


# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY









SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 8 సంచిక : 171 అమలాపురం ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ ఆదివారం 2 మార్చి 2025 పేజీలు : 12 వెల : 2/-

## అతిరథులు రంగంలోకి దిగాల్సిందే !

**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్**

కేంద్ర ప్రభుత్వం డీ లిమిటేషన్ కింద 2026 నాటికి దేశంలోని 543 లోక్ సభ స్థానాలను పునర్ విభజించబోతోంది. దీని వల్ల లాభం ఎవరికి అంటే ఉత్తరాది రాష్ట్రాలకూ అలా బీజేపీకే అని అంటున్నారు. ఎందుకు ఈ విధంగా అన్నది చూస్తే కనుక డీలిమిటేషన్ ని జనాభా ప్రాతిపదికన చేస్తూండడమే దీనికి కారణం. ఈ ప్రాతిపదికన ఎక్కువ జనాభా ఉన్న రాష్ట్రాలలో పెద్ద ఎత్తున లోక్ సభ సీట్లు పెరుగుతాయి. అవి అలా ఇలా కాదు, ఒకేసారి పదుల సంఖ్యలో పెరుగుతాయి. అదే దక్షిణాదికి వచ్చేసరికి రెండు మూడు తప్ప సీట్లు పెరిగేది లేదు. మరి ఇలాగైతే జాతీయ రాజకీయాల్లో దక్షిణ భారత దేశం పాత్ర మరింత నామమాత్రం అవుతుందని మేధావులు ప్రజాస్వామ్య ప్రియులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ దేశంలో 1970 దశకం నాటికి జనాభా పెరుగుదల ఒక పెద్ద సామాజిక సమస్యగా ఉంది. దాంతో జనాభా నియంత్రణ అమలు చేయాలని దేశం కోరింది. దానికి దక్షిణాది రాష్ట్రాలు బాగా స్పందించి వీలైనంత వరకూ కట్టడి చేశాయి. అదే సమయంలో ఉత్తరాది రాష్ట్రాలు ఈ విషయంలో వెనకబడ్డాయి. దాని వల్ల ఆయా రాష్ట్రాలలో జనాభా ఇంతకు ఇంత పెరిగిపోయింది. కానీ దక్షిణాదిన జనాభా గత కొన్ని దశాబ్దాలుగా చూస్తే కనుక చాలా తక్కువగానే ఉంది. ఈ క్రమంలో డీ లిమిటేషన్ ని జనాభా ప్రాతిపదికన చేయాలన్న కేంద్ర ప్రభుత్వం నిర్ణయం పట్ల దక్షిణాది రాష్ట్రాలు రగులుతున్నాయి. తమిళనాడు సీఎం స్టాలిన్ అయితే ఇది అన్యాయం అని అన్నారు. దీని మీద పోరాడుతామని చెప్పారు. మొత్తం సౌత్ ఇండియా ప్రాంతం అంతా ఒక్కటి కావాలని ఆయన పిలుపు ఇచ్చారు. అదే సమయంలో తెలంగాణాలోని కాంగ్రెస్ కూడా అలాగే రియాక్ట్ అవుతోంది. ఇవన్నీ పక్కన పెడితే డీ లిమిటేషన్ వల్ల దేశంలో ఎక్కడెక్కడ సీట్లు ఎంతెంత పెరుగుతాయన్నది ఒక్కసారి చూస్తే కనుక సౌత్ స్టేట్స్ కి మతి పోయేలా ఆ నంబర్ ఉందని అంటున్నారు. ఉత్తరాదిన యూపీ బీహార్ లలో పెద్ద ఎత్తున సీట్లు లోక్ సభకు పెరుగుతాయని అంటున్నారు. యూపీలో ఇపుడు 89 లోక్ సభ సీట్లు ఉన్నాయి. ఈ రోజుకీ దేశంలో అతి పెద్ద ఎంపీలు ఉన్న స్టేట్ అది డీ లిమిటేషన్ తరువాత కూడా ఆ స్థానాన్ని యూపీ నిలబెట్టుకోవడమే కాదు మరింతగా సీట్లు పెంచుకుని దేశమంతా తన మీద ఆధారపడేలా చేసుకుంటుంది అని అంటున్నారు. యూపీలో ఏకంగా 120 దాకా ఎంపీ సీట్లు పెరుగుతాయని అంటున్నారు అంటే యాభై

మిగతా 2

## 150 ఏళ్ల నాటి బ్రిటీష్ చట్టం

### ఖాన్ మార్కెట్ గ్యాంగ్‌పై మోడీ ఫైర్!



**న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్ :**

బ్రిటిష్ కాలం నాటి కొన్ని చట్టాలపై మోడీ తాజాగా సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా.. లుటియన్స్ జమాత్, ఖాన్ మార్కెట్ గ్యాంగ్ లపై ఘాటు విమర్శలు చేశారు. దేశ రాజధానిలో నిర్వహించిన ఎన్.ఎక్స్.టీ. కాన్ క్లేవ్ లో భాగంగా మాట్లాడిన ప్రధాని మోడీ... 150 ఏళ్ల క్రితం బ్రిటిష్ వారు తీసుకొచ్చిన చట్టాలను గుర్తు చేస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. అవును... బ్రిటీష్ కాలం నాటి కొన్ని చట్టాలను గుర్తు చేస్తూ "లుటియన్స్", "ఖాన్ మార్కెట్ గ్యాంగ్" లపై ప్రధాని విమర్శలు చేశారు. వివాహంలో 10 మంది కలిసి డ్యాన్స్ చేస్తే పోలీసులు వరుడిని, డ్యాన్స్ చేసినవారి కూడా

మిగతా 2

## 124 ఏళ్ల రికార్డు బద్దలు

### ఈ ఫిబ్రవరి చాలా హాట్





**న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్ :**

గతానికి భిన్నంగా ఈ ఏడాది ఆరంభం నుంచే ఎండలు ఎక్కువగా ఉన్న విషయం తెలిసిందే. తెలుగు రాష్ట్రాల విషయానికే వస్తే.. సంక్రాంతి సందర్భంగా వాతావరణం చల్లగా ఉంటుంది. అందుకు భిన్నంగా ఈసారి సంక్రాంతి వేళకే ఎండ తీవ్రత అందరికి అనుభవంలోకి వచ్చిన పరిస్థితి. సంక్రాంతితో మొదలైన హీట్.. రోజు రోజుకు పెరగటమే కానీ తగ్గట్లేదు. ఈ కారణంతో ఫిబ్రవరిలో రోటీన్ కు భిన్నమైన వాతావరణం నెలకొందన్న

మిగతా 2

## ఇక ఫుల్ టైమ్ పాలిటిక్స్?

### 30 ఇయర్స్ పృథ్వీ



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్**

సినీ నటుడు, 30 ఇయర్స్ ఇండస్ట్రీ పృథ్వీ ఇటీవల అటు మీడియాలోనూ, సోషల్ మీడియాలోనూ ఫుల్ హాట్ టాపిక్ గా మారిన సంగతి తెలిసిందే. ప్రధానంగా "లైలా" సినిమాకు సంబంధించిన ఫంక్షన్ లో మాట్లాడుతూ ఆయన చేసిన వ్యాఖ్యలు తీవ్ర వివాదం రేపాయి! అవి తమ పార్టీని ఉద్దేశించి చేసినవేనని వైసీపీ శ్రేణులు పృథ్వీతో పాటు లైలా సినిమాను టార్గెట్ చేశారు. ఆ సమయంలో ఈ విషయం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ సందర్భంగా స్పందించిన పృథ్వీ... తన వల్ల సినిమా ఇబ్బంది పడకూడదనే సంకల్పంతో ఎవరివైనా మనోభావాలు దెబ్బతిని ఉంటే సారీ చెబుతున్నానని.. ఇంతటితో దీనికి ముగింపు

మిగతా 2

## ఉచిత బస్సుకు బ్రేకులు వేస్తున్నట్లేనా ?




**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్**

ఏపీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఎప్పటి నుంచి అని విపక్షాలు ప్రశ్నిస్తున్నాయి. టీడీపీ కూటమి ప్రభుత్వం బడ్జెట్ ని తాజాగా అసెంబ్లీలో ప్రవేశపెట్టింది. ఏకంగా 3 లక్షల 22 వేల పై దాటిన ఈ భారీ బడ్జెట్ లో ఉచిత బస్సు పథకానికి సంబంధించిన ప్రస్తావన ఏదీ లేకపోవడంతో బ్రేకులు పడినట్లేనా

మిగతా 2

## వైసీపీ న్యాయం ఇంత బలహీనమా ?



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్**

వైసీపీ నాయకులు అయిదేళ్ళ పాటు అధికారంలో ఉన్నపుడు చేసిన ప్రసంగాల మీద వారు అప్పట్లో మాట్లాడిన భాష మీద ఇపుడు కేసులు పడుతున్నాయి. సరే అధికారంలో ఉన్న వారు విపక్షాన్ని టార్గెట్ చేయడం మామూలే. అయితే వైసీపీ తన వారిని రక్షించుకోవడంలో ఏమి చేస్తోంది అన్నదే ఇక్కడ ప్రశ్నగా ఉంది. వైసీపీ అధినాయకత్వం పెద్దలు అయితే అరెస్టులు చేస్తారు అయినా

మిగతా 2

## రెడ్ బుక్ ప్రకారం నడుచుకుంటే వైసీపీ నేతలు ఎవరూ మిగలరు!

### రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్**

వైసీపీ నేత, సినీ నటుడు పోసాని క్రిష్ణమురళి అరెస్టుపై రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత తొలిసారిగా స్పందించారు. అదీ ముఖ్యంగా పోసాని విమర్శలకు వైసీపీలోని ఓ కీలక నేత స్క్రిప్ట్ ఇచ్చారని రిమాండు రిపోర్టులో పోలీసులు ప్రస్తావించారనే విషయం వెలుగు చూసిన తర్వాత హోంమంత్రి వ్యాఖ్యలు ఆసక్తికరంగా మారాయి. రాష్ట్రం మొత్తం మీద పోసానిపై

మిగతా 2

## ఎమ్మెల్యే నల్లమిల్లి దయార్థ్ర హృదయం



**అనపర్తి, విశ్వంవాయిస్ న్యూస్:**

పెద్దమనిషిగా మధ్య వర్తిత్వం వహించడానికి వెళ్ళిన ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఆ పేద కుటుంబం పరిస్థితికి జాలిపడి రూ 10లక్షల సియం రిలీఫ్ ఫండ్ ఇప్పించి తన గొప్ప మనసు చాటుకున్నారు. వివరాల్లోకి వెళితే రాజమండ్రి రూరల్ కోలమూరుకి చెందిన ఎస్.రమణ గర్భిణి అయిన తన భార్యకు సీరియస్ కావడంతో రాజమండ్రిలోని ఓ ప్రైవేటు హాస్పిటల్‌లో

మిగతా 2

## బడ్జెట్‌తో రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది

### పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్



**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్ :**

రాష్ట్రాన్ని టూరిజంలో అభివృద్ధి చేసేందుకు పెట్టుబడులు తీసుకొచ్చేందుకు జర్మనీ బెర్లిన్ పర్యటనకు వెళ్తున్నట్టు ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. శనివారం రాజమహేంద్రవరం

మిగతా 2

## అబద్ధాల కుప్పగా రాష్ట్ర బడ్జెట్

### పథకాలు అమలు చేయకుండా చంద్రబాబు మోసం.. మాజీ ఎంపీ మార్గాని భరత్ మండిపాటు



**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ అబద్దాల కుప్పగా, చంద్రబాబు మోసాలకు ప్రతిరూపంగా ఉందని వైయస్సార్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎంపీ మార్గాని భరత్ ఆక్షేపించారు. భరత్ రామ్ మాట్లాడుతూ ఎన్నికల ముందు చంద్రబాబు చెప్పిన మాటలకు, ఇప్పుడు కేటాయింపులకు పొంతన లేకుండా బడ్జెట్ రూపొందించారని, ఇదంతా సూపర్ సిక్స్ పథకాల అమల్లో ప్రజలను మోసం చేయడంలో భాగమే అని ఆయన ఆరోపించారు. తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ పథకాలకు అరకొర నిధులు కేటాయించడం చూశాక వాటిని కూడా సక్రమంగా అమలు చేయరన్నది స్పష్టమవుతోందని,ఎవరు కౌటిల్యుడు? ఎవరు చంద్రగుప్తుడు? అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశపెడుతున్న సందర్భంగా పయ్యావుల కేశవ్ తనను తాను కౌటిల్యుడిగా, చంద్రబాబును చంద్రగుప్త మౌర్యుడిగా పోల్చాడు. సామాన్యుడి సంక్షేమమే తన సంక్షేమంగా భావించి ప్రజలకు మేలు చేసిన

మిగతా 2

## పోసానికి అనారోగ్యం ఓ నాటకం

### సీఐ సంచలన వ్యాఖ్యలు!




**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్**

సినీనటుడు, వైసీపీ నేత పోసాని కృష్ణమురళి ప్రస్తుతం రాజంపేట సబ్ జైల్లో ఉన్న సంగతి తెలిసిందే. కులాలు, రాజకీయ పార్టీల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టేలా వ్యవహరించారంటూ నమోదైన కేసులో అన్నమయ్య జిల్లా రైల్వేకోడూరు కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది. దీంతో... మార్చి 12వ తేదీ వరకూ పోసాని కృష్ణమురళి రిమాండ్ లో ఉండనున్నారు. ఈ సమయంలో పోసాని కృష్ణమురళి తీవ్ర అనారోగ్యానికి

మిగతా 2

## చంద్రబాబు ఒంటరేనా ?

### శిష్యుడు కూడా ఎదురుతిరుగుతున్నాడా?



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్**

దక్షిణాది రాష్ట్రాల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు ఒంటరి అవుతున్నారా? అనే చర్చ మొదలైంది. దక్షిణాదిలోని ఐదు ప్రధాన రాష్ట్రాల్లో ఏపీ మినహా మిగిలిన అన్ని రాష్ట్రాలను ఇండి కూటమి పార్టీలే పాలిస్తున్నాయి. అయితే, త్వరలో జరిగే లోక్ సభ స్థానాల డీలిమిటేషన్ పై దక్షిణాది రాష్ట్రాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ప్రస్తుతం ప్రతిపాదనల్లో ఉన్న ప్రక్రియ యథా ప్రకారం అమలు అయితే ఏపీ కూడా లోక్ సభ స్థానాలను కోల్పోవాల్సివస్తోంది. జనభా నియంత్రణ పాటించిన దక్షిణాదిలో భారీగా సీట్లు తగ్గి ఆ మేరకు ఉత్తరాదికి పార్లమెంటు సీట్లు పెరుగుతాయంటున్నారు. దీనివల్ల దక్షిణాదికి రాజకీయంగా ప్రాధాన్యం తగ్గిపోతుందనే ఆందోళన పెరుగుతోంది. దీంతో దక్షిణాది రాష్ట్రాలు కేంద్రం ప్రభుత్వంపై ఒత్తిడి చేసేందుకు సంఘటిత

మిగతా 2

# ఎడిటర్ వాయిస్

## రీబూట్!

సాంకేతికత, డిజిటల్ పరికరాలు అనివార్యమైన యుగంలో మనమున్నాం. స్క్రీన్‌లు మనిషి జీవితంపై ఆధిపత్యం చెలాయిస్తున్నాయి. చిన్నారికి ఆకాశంలో చందమామను చూపించి గోరుముద్దలు తినిపించే తల్లులు% స్మార్ట్‌ఫోన్‌లో కార్టూన్‌లు చూపిస్తున్నారు. మన చుట్టూ వున్న వాస్తవిక ప్రపంచం కంటే% స్మార్ట్‌ఫోన్‌లు, టాబ్లెట్‌లు, వైఫై యాక్సెస్, ఇంటర్నెట్‌తో 247 వర్చువల్ ప్రపంచంతో కనెక్ట్ అయ్యే వుంటున్నాం. నెలల చిన్నారి నుంచి పండు ముదుసలి వరకూ స్మార్ట్‌ఫోన్‌లకు అతుక్కుపోతున్న పరిస్థితి. కుటుంబంలోని నలుగురూ నాలుగు స్క్రీన్‌లలో వారికి నచ్చిన ప్రపంచంలో విహరిస్తున్నారు తప్ప పక్కనే వున్న వారిని పట్టించుకునే స్థితిలేదు. చిన్నా పెద్దా తేడాలేకుండా ఫేస్‌బుక్‌లో రీల్స్, యూట్యూబ్‌లో షార్ట్స్, వాట్సప్‌లో చాటింగ్, మెసెంజర్‌లో మీటింగ్ సర్వసాధారణంగా మారింది. స్టేటస్‌లు, లైక్‌లు, షేర్‌లు, మెసేజ్‌లతో గంటలకొద్దీ కాలం ఆవిరైపోతోంది. మనం నష్టపోతున్న కాలాన్ని ప్రకటనల రూపంలో కార్పొరేట్ కంపెనీలు సొమ్ము చేసుకుంటున్నాయి. గతించిన కాలం తిరిగిరాదు. కరిగిపోతే గాని కాలం విలువ తెలియదు. 'మీరు చేయగలనని నమ్మినా, చేయలేనని నమ్మినా- మీ నమ్మకం నిజమౌతుంది' అంటారు హెన్రీఫోర్డ్. ప్రపంచంతో తిరిగి కనెక్ట్ అవడానికి, మనల్ని మనం రీబూట్ చేసుకోవడానికి 'జాతీయ అన్‌ప్లగ్గింగ్ దినోత్సవం' ఒక మార్గం. 'మీరు ప్రపంచంలో మార్పును చూడాలనుకుంటే, ముందుగా మీరు మారండి' అంటారు గాంధీజీ. ప్రకృతిలోని సౌందర్యాన్ని, సమాజంలోని బంధాలను ఆస్వాదించాలంటే, మానవ జీవితంలోని ప్రతి క్షణాన్నీ నిర్వచించే వర్చువల్ ప్రపంచం నుంచి డిస్‌కనెక్ట్ కావాలి. ల్యాప్‌టాప్, టాబ్లెట్‌లను పవర్ ఆఫ్ చేసి, స్మార్ట్‌ఫోన్‌ను ఇంట్లోనే వదిలేసి% ప్రకృతిని అనుభవించండి. జనాలతో మమేకం కండి. ఏ పార్కులోనో కాసేపు గడపండి. ఎగిరే పక్షులను, చెట్లపైకి ఎక్కే ఉడుతలను, ప్రవహించే నీటి సవ్వడిలోని సంగీతాన్ని ఆస్వాదించండి. సూర్యోదయంలోని లేలేత కిరణాల వేడిని, సూర్యాస్తమయంలోని అద్భుత సౌందర్యాన్ని అనుభవించండి. పిల్లలతో కాసేపు ఆడుకోండి. స్నేహితులతో కలిసి కప్పు కాఫీ తాగండి. కుటుంబ సభ్యులతో ఆహ్లాదకరంగా గడపండి. వాటిని కూడా పుస్తకంలోని బొమ్మలాగో, యూట్యూబ్ వీడియోలాగో చూడకండి. మీ డిజిటల్ పరికరాలు అన్‌ప్లగ్గింగ్ వల్ల కొన్ని మెయిల్స్, వాట్సప్ స్టేటస్‌లు చూడలేకపోవచ్చు. ఆన్‌లైన్ మిత్రుల సందేశాలకు జవాబు ఇవ్వలేకపోవచ్చు. కానీ, వాస్తవిక ప్రపంచంలో అసలైన స్నేహితులతో మనస్ఫూర్తిగా గడపగలుగుతారు. కుటుంబ బంధాలను కొత్తగా చూడగలిగే సమయం దొరుకుతుంది. ఒక్కరోజైనా వర్చువల్ ప్రపంచం నుంచి బయటపడి% ఒరిజినల్ ప్రపంచంలో బతకమని, బతికి చూడమని చెప్పడానికే ప్రతి ఏడాది మార్చి 7న 'అన్‌ప్లగ్గింగ్ డే' జరుపుకుంటున్నారు. 24గంటల తర్వాత దైనందిన జీవితంలో అన్‌ప్లగ్ చేసిన క్షణాలను ఏకీకృతం చేయడానికి మనల్ని ప్రేరేపిస్తుంది. ఇదంతా సాంకేతికతను, డిజిటల్ పరికరాలను వదిలేయాలని కాదు. వాటిని అవసరం మేరకు పరిమితంగా ఉపయోగించుకోవాలి. డిజిటల్ అలవాట్లు పిల్లల అభివృద్ధిని ప్రతికూలంగా ప్రభావితం చేస్తాయి. నిద్రలేమికి కారణమౌతాయి. కుటుంబ సభ్యుల మధ్య సంబంధాలను క్షీణింపజేస్తాయని పలు అధ్యయనాలు చెప్తున్నాయి. 'మీరు మీ భవిష్యత్‌ను మార్చలేరు. కానీ, మీ అలవాట్లను మార్చుకోగలరు. కాబట్టి, మీ అలవాట్లే% మీ భవిష్యత్‌ను మారుస్తాయి' అంటారు అబ్దుల్ కలామ్. జీవితంలోని స్తబ్దతను మాయం చేసి, మన ప్రియమైనవారితో, మన చుట్టూ వున్న ప్రపంచంతో తిరిగి కనెక్ట్ అవడానికి ఈ రోజు ఉపయోగపడుతుంది.



ఎడిటర్ : కె. సునీల్‌కుమార్

(మొదటిపేజీ తరువాయి)

## 150 ఏళ్ల నాటి బ్రిటీష్ చట్టం

అరెస్ట్ చేయగల చట్టం దేశానికి స్వాతంత్రం వచ్చిన తర్వాత 74 ఏళ్ల పాటు కొనసాగిందని.. ఆ చట్టాన్ని బీజేపీ సర్కార్ రద్దు చేసిందని తెలిపారు. ఈ విషయంపై "లుటియన్స్", "ఖాన్ మార్కెట్ గ్యాంగ్" లు మౌనంగా ఉండటంపై ప్రధాని విమర్శలు గుప్పించారు. 150 ఏళ్ల క్రితం బ్రిటిష్ వారు ఈ చట్టాన్ని తీసుకొచ్చారని.. స్వాతంత్రం వచ్చిన తర్వాత కూడా అది 75 సంవత్సరాల పాటు కొనసాగిందని ప్రధాని ఎత్తి చూపారు. దాన్ని తమ ప్రభుత్వమే రద్దు చేసిందని వెల్లడించారు. బ్రిటిష్ వారు తీసుకొచ్చిన ఈ డ్రామటిక్ పెర్ఫార్మెన్స్ యాక్ట్ చట్టం 75 ఏళ్ల స్వతంత్రం తర్వాత కూడా ఉందని.. అంటే, పెళ్లి సమయంలో 10 కంటే ఎక్కువ మంది డ్యాన్స్ చేస్తుంటే.. పోలీసులు వారిని, వరుడిని కూడా అరెస్ట్ చేయవచ్చుని.. తమ ప్రభుత్వం దాన్ని రద్దు చేసిందని అన్నారు. ఒకవేళ తానే అలాంటి చట్టం తీసుకొచ్చి ఉంటే.. అదే వ్యక్తులు తన జుట్టు పీకేసేవారని పేర్కొన్నారు!

## 124 ఏళ్ల రికార్డు బద్దలు

అభిప్రాయం నెలకొంది. ఈ వాదనకు బలం చేకూరేలా గణాంకాలు వెలువడ్డాయి. శివరాత్రి తర్వాత నుంచి మొదలయ్యే వేసవికి భిన్నంగా ఈ ఏడాది ఇప్పటికే వేడి తీవ్రత ఎక్కువగా ఉంది. ఈ కారణంగానే 124 ఏళ్ల నాటి రికార్డులు బద్ధలు కొట్టాయి. 124 ఏళ్లలో అత్యంత వేడి నెలగా ఈ ఫిబ్రవరి నిలిచింది. దీంతో కొత్త రికార్డు నమోదైంది. గత నెలలో సగటు 22 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదైంది. 1901 తర్వాత ఫిబ్రవరిలో ఈ స్థాయి సగటు నమోదు కావటం ఇదే మొదటిసారి అని చెబుతున్నారు. చరిత్రలోనే తొలిసారి ఈ ఫిబ్రవరిలో దేశ వ్యాప్తంగా ఉష్ణోగ్రతలు ఏకంగా 15 డిగ్రీలకు పైనే నమోదై సరికొత్త రికార్డుల్ని క్రియేట్ చేశాయి. సగటు గరిష్ఠ ఉష్ణోగ్రతల విషయంలోనూ 2023 ఫిబ్రవరి రికార్డుల్ని సైతం దాదాపు అధిగమించిన పరిస్థితి. పర్యావరణ మార్పుల తాలుకూ విపరిణామాలకు ఈ ఉష్ణో ధోరణులు తాజా నిదర్శనంగా అభివర్ణిస్తున్నారు.

## ఇక ఫుల్ టైమ్ పాలిటిక్స్?

పలకండి అని.. బాయ్ కాట్ లైలా వద్దు, వెల్కమ్ లైలా అనండని కోరుతూ ఓ వీడియో విడుదల చేశారు. సరే ఇక్కడితో ఈ విషయం ముగిసింది అని చాలామంది భావించారని అంటారు. ఈ సమయంలో ఇటీవల ఎక్స్ వేదికగా స్పందించిన పృథ్వీ... తన భావలను తాను స్టేజ్ పైన ప్రకటిస్తుంటే ఫీల్ అవుతున్నారని.. అందువల్ల ఈ రోజు నుంచి ఎక్స్ వేదిక ఉపయోగించుకుని తన భావ ప్రకటన స్వేచ్ఛను తెలియపరుస్తానని ప్రకటించారు. నాటి నుంచి పృథ్వీ సోషల్ మీడియా వేదికగా కూటమి ప్రభుత్వానికి, ప్రత్యేకంగా జనసేనకు మద్దతు ప్రకటిస్తూ.. వైసీపీని పరోక్షంగా ఎద్దేవా చేస్తూ బిజీగా గడుపుతున్నట్లున్నారనే చర్చ నెట్టింట మొదలైందని అంటున్నారు. ఈ సందర్భంగా తన సినిమా కెరీర్ ను పూర్తిగా పక్కనపెట్టి మరీ ఫుల్ టైమ్ పాలిటిక్స్ పై దృష్టి పెట్టినట్లు కనిపిస్తోందని ప్రచారం మొదలైందని చెబుతున్నారు. ఇదే సమయంలో.. సినిమా అవకాశాల కోసం ప్రయత్నాల స్థానంలో ఆయన దూకుడుగా రాజకీయ వ్యాఖ్యతగా మారారని.. తరచూ ఎక్స్ వేదికగా వైసీపీని లక్ష్యంగా చేసుకుని దూకుడు ప్రదర్శిస్తున్నరనే చర్చ అటు సినిమా సర్కిల్స్ లోనూ, ఇటు రాజకీయ వర్గాల్లోనూ నడుస్తోందని చెబుతున్నారు.

## బ్రేకులు వేస్తున్నట్లేనా ?

అన్న దౌట్లు వ్యక్తం అవుతున్నాయి. ఏపీలో ఉచిత బస్సు ప్రయాణానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంటే బడ్జెట్ లో నిధుల కేటాయింపు జరగాలి కదా అన్న వాదన కూడా ఉంది. నిజానికి చూస్తే ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఉచిత బస్సు పథకాన్ని ప్రారంభిస్తారు అని అంతా అనుకున్నారు. ఎందుకంటే తెలంగాణా కర్ణాటక లో ఎన్నికల హామీలలో మొదటిదానిగా ఉచిత బస్సుకే అధిక ప్రాధాన్యత ఇచ్చారు కాబట్టి. పైగా సామాన్య మహిళలను ఆకట్టుకోవాలన్నా ప్రచారం పీక్స్ కి చేరాలన్నా ఇంతకు మించిన భారీ పథకం వేరొకటి లేనే లేదు కానీ కూటమి ప్రభుత్వం మాత్రం ఆ దిశగా ఆలోచన చేయలేదు దాని కోసం అధ్యయనాలు కమిటీలు నివేదికలు అంటూ కాలం వెళ్ళబుచ్చింది. అలా ఇతర రాష్ట్రాలలో ఉచిత బస్సు పథకం ఏ తీరున సాగుతుందో అధ్యనం చేయడానికి ఒక కమిటీని వేసింది. ముందుగా అధికారులతో కమిటీని వేసి ఆనక మంత్రులతో కూడా కమిటీని వేసింది. ఇలా ఈ కమిటీలు ఇచ్చిన నివేదికలను చూసిన మీదటనే సర్కార్ ఆలోచనలో పడింది అని అంటున్నారు. %ూశ్రీంశీ =ముఎ% – ఎమ్మెల్సీకి రాజీనామా? తీన్మార్ మల్లన్న ఇప్పుడు ఏం చేస్తారు..? ఉచిత బస్సు పథకం వల్ల రాజకీయ లాభం కంటే నష్టమే ఎక్కువగా ఉంటుందని కూడా ఆయా రాష్ట్రాల పరిణామాలు చెబుతున్నాయని అంటున్నారు. అంతే కాదు మరో వైపు చూస్తే ఆటో కార్మికులు దీని వల్ల నష్టపోతున్నారు. పురుష ప్రయాణీకులలో అవేశం కలుగుతోంది. అలాగే ప్రభుత్వానికి ఖర్చు తడిసి మోపెడవుతోంది. ఆర్టీసీకి నష్టాలు అలా పెరిగిపోతున్నాయి. దాంతోనే మొదట దసరా నుంచి అనుకున్న ఉచిత బస్సు సంక్రాంతికి అలా ఉగాదికి మారింది కానీ ఇంకా బస్సు రోడ్డెక్కలేదు అని అంటున్నారు. తాజా బడ్జెట్ లో కూడా ఆ ఊసే లేకపోవడంతో సర్కార్ పునరాలోచనలో పడిందా అన్న చర్చ వస్తోందిట. ఇక ఇతర రాష్ట్రాలలో ఉచిత బస్సు పథకం ద్వారా ప్రభుత్వానికి భారం బాగా పెరిగిందని తెలుస్తోంది. అక్కడ అదనపు బస్సులను కూడా కొనుగోలు చేయడం ప్రత్యేకంగా సిబ్బందిని నియమించడం తో ఆర్టీసీ చార్జీలు కూడా పెంచాల్సి వచ్చిందని అంటున్నారు. ఏపీలో చూస్తే ఉచిత బస్సుని జిల్లాలకే పరిమితం చేయాలని చూసినా దానికి కూడా అదనపు సిబ్బంది అవసరం అలాగే అదనపు బస్సులు అవసరం అని అంటున్నారు ఇపుడు ప్రభుత్వం ఉన్న ఈ పరిస్థితులలో అంత ఖర్చు చేయడం కష్టమే అన్న భావన ఉంది.

## ఇంత బలహీనమా ?

భయపడవద్దు అని చెబుతున్నారు. అదే సమయంలో లీగల్ టీం సహాయం ఉంటుందని భరోసా ఇస్తున్నారు. కానీ జరుగుతున్నది వేరు అంటున్నారు. లీగల్ టీం అయితే అరెస్టు అయి జైలు గోడల మధ్యన మగ్గుతున్న వారిని కానీ అరెస్ట్ అయిన వారిని కానీ బయటకు తెచ్చే విషయంలో ఫెయిల్ అవుతోంది అని అంటున్నారు. వైసీపీ లీగల్ టీం కి ప్రధాన కార్యదర్శిగా పొన్నవోలు సుధాకరరెడ్డి ఉన్నారు. అలాగే ప్రెసిడెంట్ గా మనోహర్ రెడ్డి ఉన్నారు. లీగల్ టీం ప్రతీ జిల్లాలో అలాగే నియోజకవర్గాలలో బలంగా ఉంటూ అక్రమ కేసుల విషయంలో గట్టిగా పోరాడుతుందని న్యాయ రక్షణ ఇస్తుందని అధినాయకత్వం చెప్పినా గత తొమ్మిది నెలలుగా పెద్దగా జరిగింది అయితే లేదని అంటున్నారు. చాలా మంది సోషల్ మీడియా యాక్టివిస్టులు అరెస్టులు అయి నానా అవస్థలు పడ్డారని గుర్తు చేస్తున్నారు. మరో వైపు చూస్తే కొందరు పెద్ద నాయకులు మాజీ మంత్రుల విషయంలోనూ ఇలాగే జరిగింది అని అంటున్నారు. మాజీ ఎంపీ నందిగం సురేష్ అయితే నెలల తరబడి జైలులో మగ్గాక ఎట్టకేలకు తన సొంత న్యాయ బలంతోనే బయటకు బెయిల్ మీద వచ్చారు అని అంటున్నారు. అలాగే మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామక్రిష్ణారెడ్డి కూడా తనకు ఉన్న నాయ బృందంతోనే బెయిల్ సాధించగలిగారు తప్ప పార్టీ లీగల్ టీం వల్ల కాదనే అంటున్నారు. ఇక మాజీ మంత్రి జోగి రమేష్ కూడా బెయిల్ తెచ్చుకున్నది తన సొంత లాయర్ టీం తోనే కానీ పార్టీ నుంచి కాదని అంటున్నారు. ఇక చూస్తే వరసగా మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ అరెస్టు అయి జైలులో ఉన్నారు. ఆయనకు బెయిల్ విషయంలో వాదించిన లీగల్ టీం బెయిల్ ని తీసుకుని రాలేకపోయింది అని అంటున్నారు. అలాగే లేటెస్ట్ గా పోసాని క్రిష్ణ మురళి విషయంలో కూడా బెయిల్ రాక ఆయనకు 14 రోజుల రిమాండ్ విధించారు. ఈ కేసులలో వైసీపీ లీగల్ టీం లాయర్లు బలంగా వాదించలేదా అన్న చర్చ సాగుతోంది. గతంలో తెలుగుదేశం వారిని అరెస్ట్ చేసినపుడు స్ట్రాంగ్ పాయింట్స్ ని టీడీపీ లీగల్ టీం కోర్టు ముందు పెట్టి బెయిల్ వచ్చేలా చూసుకుంది. అలా మాజీ మంత్రులు ఇతర సీనియర్లు అంతా కూడా బెయిల్ పొందారు. మరి వైసీపీలో అయితే అంతా అరెస్టు అయి ఇబ్బంది పడుతున్నారు అంటే వైసీపీ న్యాయం మరీ ఇంత బలహీనమా అన్న చర్చ వస్తోంది.

## వైసీపీ నేతలు ఎవరూ మిగలరు!

17 కేసులు నమోదయ్యాయని, తప్పు చేశారని తేలిన తర్వాతే అరెస్టు చేశామన్నారు. కూటమి పాలనలో కక్ష సాధింపులకు స్థానం లేదని చెబుతూనే పోసాని అరెస్టుపై హోంమంత్రి సంచలన కామెంట్స్ చేశారు. అనంతపురం పోలీసు శిక్షణ కళాశాలలో ఎస్ఐల పాసింగ్ అవుట్ పెరేడులో పాల్గొనేందుకు హోంమంత్రి వచ్చారు. ఆ కార్యక్రమం మీడియాతో మాట్లాడిన హోంమంత్రి అనిత గత ప్రభుత్వంలో కీలకంగా వ్యవహరించిన నేతలపై ఘాటు విమర్శలు చేశారు. తప్పు చేస్తే ఎంతటి వారినైనా విడిచిపెట్టమని, తప్పుడు పనులు చేసిన వారు చట్టం నుంచి తప్పించుకోలేరని హోంమంత్రి స్పష్టం చేశారు. సమాజంలో విద్వేషాలు రెచ్చగొట్టేలా మాట్లాడేవారిని ఎట్టిపరిస్థితుల్లోనూ విడిచిపెట్టమని ఆమె తేల్చిచెప్పారు. సినీ నటుడు పోసాని క్రిష్ణమురళి వైసీపీ నేత హోదాలో అత్యంత దారుణంగా మాట్లాడినందునే కేసులు నమోదయ్యాయని చెప్పారు. రాష్ట్రంలో పోసానిని సమర్థించేవారు ఒక్కరైనా ఉన్నారా? అంటూ ఆమె ప్రశ్నించారు. ఇక మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్ అంతర్యుద్ధం కోసం మాట్లాడుతున్నారని, అయితే ఆయన ముందుగా వైసీపీలో జరిగే అంతర్యుద్ధంపై ఆలోచించుకోవాలని సూచించారు. నోటిని అదుపులో పెట్టుకోవాలని గోరంట్ల మాధవ్ ను హెచ్చరిస్తున్నా, నోటికొచ్చినట్లు మాట్లాడతాం అంటే కుదరదు. ఇక్కడ ఉన్నది వైసీపీ ప్రభుత్వం కాదు కూటమి ప్రభుత్వమని గుర్తించుకోవాలన్నారు. ఏది పడితే అది మాట్లాడతామంటే తాము సహించమని వ్యాఖ్యానించారు.

## దయార్థ్ర హృదయం

చేర్పించగా ఆమె ఏడవ నెలలోనే ప్రసవించింది.నెలలు పూర్తవకముందే పుట్టడంతో ఆ బిడ్డకు అత్యవసర వైద్యం చేయించవలసి వచ్చింది. అప్పటికే డాక్టర్లు హోప్స్ తక్కువగా ఉన్నాయని చెప్పినప్పటికీ బిడ్డ మీద ఆశతో సుదీర్ఘ వైద్యానికి సిద్ధపడ్డారు ఆ దంపతులు. అయినా బిడ్డను దక్కించుకోలేకపోయారు. ఓప్రక్క బిడ్డ బ్రతకకపోయినా ఖరీదైన వైద్యం కావడంతో హాస్పిటల్ బిల్లు రూ.13 లక్షలకు చేరింది. పేదకుటుంబం కావడంతో బిల్లు చెల్లించలేని పరిస్థితి. సమస్య జఠిలంగా మారి వివాదం కావడంతో సన్నిహితుల అభ్యర్ధన మేరకు మధ్యవర్తిగా ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి వెళ్ళడం జరిగింది. హాస్పిటల్ వారితోను, రమణ కుటుంబ సభ్యులతోను మిగతా పెద్దలతోను చర్చలు జరిపారు. రమణ కుటుంబం పరిస్థితి చూసి నల్లమిల్లి హృదయం చలించిపోయింది. ఓప్రక్క పుట్టిన బిడ్డను కోల్పోయి మరో ప్రక్క బిడ్డ వైద్యం కోసం లక్షలు ఖర్చు అయిన పరిస్దితులలో దిక్కుతోచని ఆ దళిత కుటుంబం తమను ఏదొక విధంగా ఆదుకోవాలని అభ్యర్దించడం నల్లమిల్లిని కలచివేసింది. సంప్రదింపులకు వచ్చిన మిగతా పెద్దల దగ్గర నుండి రూ.2 లక్షల విరాళాలు సేకరించిన నల్లమిల్లి ఆదంపతులకు అందజేసారు. హాస్పిటల్ నుండి మెడికల్ బిల్లులు సేకరించి సియం రిలీఫ్ ఫండ్ కి అప్లయ్ చేసారు. ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబుని కలిసిన నల్లమిల్లి ఈ అంశం గురించి వారితో చర్చించారు. రాష్ట్ర ఆర్దిక పరిస్దితి దారుణంగా ఉన్న పరిస్దితులలో రూ పది లక్షలు ఇవ్వడం సాధ్యం కాదని చెప్పిన ముఖ్యమంత్రికి ఆ కుటుంబ దీన స్థితి గురించి జరిగిన నష్టం గురించి వివరించారు నల్లమిల్లి. దాంతో "మీరు అడిగారు కాబట్టి మీ కోసం శాంక్షను చేయక తప్పడం లేదు రామకృష్ణారెడ్డి"అంటూ ముఖ్యమంత్రి రూ పది లక్షల సియం రిలీఫ్ ఫండ్ మంజూరు చేసారు. నల్లమిల్లి చేసిన సహాయానికి ఆనంద భాష్పాలతో నేడు రామవరం వచ్చిన రమణ కుటుంబం నల్లమిల్లి ఇంటికి వచ్చి హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలియజేసుకు న్నారు.ఆనాడు మధ్యవర్తిత్వం కోసం వచ్చిన పెద్దలంతా నల్లమిల్లి కృషిని వేనోళ్ళ పొగిడారు. నేడు రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే బుచ్చయ్యచౌదరి చేతుల మీదుగా రమణ దంపతులకు సహాయం అందించారు. హ్యాట్సాప్ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి.

## అభివృద్ధి చెందుతుంది

మంత్రి కందుల దుర్గేష్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ కు పెట్టుబడులను ఆకర్షించేందుకు ఈనెల 4,5,6 తేదీలలో బెర్లిన్ పర్యాటక సదస్సు వెళ్తుతున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వం వ్యక్తిగత దూషణలకే పరిమితం చేసింది తప్ప టూరిజం లో అభివృద్ధి చేయలేదని విమర్శించారు.కేరళ మించిన అందాలు మనకు ఉన్నాయని పేర్కొన్నారు. పర్యాటక చిత్ర పటంలో టూరిజం కు ట్రావెల్ కూడా ఉపయోగ పడాలని అన్నారు. ఎడ్వంచర్, కల్చర్,పర్యాటక అభివృద్ధి ద్వారా ఉద్యోగ అవకాశాలు కలుగుతాయని అన్నారు. ఎకో టూరిజం డెవలప్మెంట్ , బ్లూ ఫ్లాగ్ బీచ్ ల ద్వారా అంతర్జాతీయంగా నిధులు మంజూరు అవుతాయని అన్నారు విశాఖపట్నం రామకృష్ణ బీచ్ ను బ్లూ ఫ్లాగ్ బీచ్ గా తీర్చిదిద్ద వచ్చిందని అన్నారు. పోలవరం నుంచి మరకచర్ల వరకు సస్యశ్యామలం చేయబోతున్నామని పేర్కొన్నారు. జర్మనీ రాజధాని బెర్లిన్ లో ఐటిబి 2025 పర్యటక ఈవెంట్ జరగ బోతుందని దానికి ఏపీ తరఫున తాను ఎండి ఆమ్రపాలి హాజరవుతున్నామని తెలిపారు. కేరళ, గుజరాత్, మహారాష్ట్ర లకు మించి ప్రకృతి రమణీయత ఉన్న ప్రాంతం ఉమ్మడి గోదావరి జిల్లాల లో ఉన్నప్పటికీ సరైన గుర్తింపు లేదని వివరించారు. పార్టీ పరంగా ఆవిర్భావ సభలో దిశా నిర్దేశం ఆచేయబోతున్నామని తెలిపారు. ఈ14 న ఆవిర్భావ దినోత్సవం జరగనుందని పేర్కొన్నారు. ఏప్రిల్ నుండి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పర్యటనలు ఉంటాయని చెప్పారు.

## అబద్ధాల కుప్పగా రాష్ట్ర బడ్జెట్

చంద్రగుప్తమౌర్యుడితో చంద్రబాబును పోల్చడం విడ్డూరంగా ఉంది. సూపర్ సిక్స్ హామీలకు సంబంధించిన బడ్జెట్‌లో నిధులు కేటాయించకుండా గొప్పలు చెప్పుకోవడం కన్నా దౌర్భాగ్యం ఇంకోటి ఉంటుందా? ఇప్పటికే కూటమి ప్రభుత్వం దాదాపు రూ.1.40 లక్షల కోట్ల అప్పు చేసింది. మరోవైపు బడ్జెట్ ప్రసంగంలో భారతదేశంలో అప్పు తీసుకునే శక్తి లేని రాష్ట్రంగా ఏపీ తయారైందని ఆర్థిక మంత్రి పచ్చి అబద్ధాలు చెప్పారు. ప్రభుత్వం ప్రతిపాదించిన రూ.3.22 లక్షల కోట్ల బడ్జెట్‌లో ఆదాయం కింద రూ.2.17 లక్షల కోట్లు వస్తుందని అంచనా వేశారు. ఇందులో రూ. 1.04 లక్షల కోట్లు అప్పు కింద సమీకరిస్తున్నామని వారే చెప్పారు. **మాటలకు చేతలకు పొంతన లేదు :** అభివృద్ధి, సంక్షేమాన్ని సమానంగా తీసుకెళ్తామని ప్రకటించిన కూటమి ప్రభుత్వం రెవెన్యూ వ్యయం కింద రూ.2.51 లక్షల కోట్లు కేటాయించి, మూలధన వ్యయం కింద కేవలం రూ.40 వేల కోట్లు కేటాయించింది. అంటే వారు చెప్పే మాటలకు చేసే పనులకు పొంతన లేదని అర్థమవుతుంది. 1995లో ఉమ్మడి రాష్ట్రంలో తొలిసారి సీఎం అయిన చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేసే నాటికి ప్రభుత్వం జీతాలివ్వలేని స్థితిలో ఉందని చెప్పి, అంతకు ముందు పాలించిన ఎన్టీఆర్‌ను ఘోరంగా అవమానించారు. వాస్తవానికి ఆ రోజుల్లో మిగులు బడ్జెట్ ఉంటే ప్రజలకు పచ్చి అబద్ధాలు చెప్పారు. చంద్రబాబు సీఎం అయ్యాకే రాష్ట్రం అప్పుల పాలైంది.సీనియర్ నాయకుడు అయి ఉండి కూడా బడ్జెట్ ప్రసంగంలో పయ్యావుల కేశవ్ తన మంత్రి పదవి కాపాడుకోవడానికి నారా లోకేష్‌ను, సీఎం చంద్రబాబును పొగిడే దుస్థితికి దిగజారిపోయారు.

**పారిశ్రామికవేత్తలను తరిమేస్తున్నారు :** పెయిడ్ ఆర్టిస్టును అడ్డం పెట్టి చంద్రబాబు ప్రభుత్వం సజ్జన్ జిందాల్‌ను వేధించి ఏపీ నుంచి తరిమేస్తే ఆయన కంపెనీ జేఎస్‌డబ్ల్యూ మహారాష్ట్రలో రూ.3 లక్షల కోట్లు పెట్టుబడులు పెడుతోంది. ఇలాంటోళ్లు జగన్ పారిశ్రామికవేత్తలను తరిమేశాడని తప్పుడు ప్రచారం చేశారు. పొరుగునే ఉన్న తెలంగాణ, కర్నాటక, మహారాష్ట్ర వంటి రాష్ట్రాలు దావోస్‌లో లక్షల కోట్లు ఒప్పందాలు చేసుకుంటే.. రాష్ట్ర యువతకు ఏడాదికి 4 లక్షల ఉద్యోగాలిస్తామన్న తండ్రీ కొడుకులు చంద్రబాబు, లోకేష్ ఉత్త చేతులతో తిరిగొచ్చారు. ఉద్యోగాలివ్వలేని పక్షంలో నెలకు రూ.3 వేలు నిరుద్యోగ భృతి ఇస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చిన చంద్రబాబు, ఆ పథకానికి బడ్జెట్లో రూపాయి కూడా కేటాయించకుండా 20 లక్షల మంది నిరుద్యోగ యువతను నిలువునా మోసగించాడు.

**పథకాలన్నీ నిర్వీర్యం :** ఎన్టీఆర్ వైద్య సేవ అని పేరు మార్చి ఆరోగ్యశ్రీ పథకాన్ని పూర్తిగా నిర్వీర్యం చేశారు. ట్రస్టు మోడల్ నుంచి ఇన్సూరెన్స్ మోడల్‌కి మార్చేసి పేదలకు ఉచిత వైద్యం అందని ద్రాక్షగా మార్చేశారు. గతేడాది బడ్జెట్‌లో సూపర్ సిక్స్‌లో ఏ ఒక్క హామీని అమలు చేయకపోగా, ఈ ఏడాది బడ్జెట్లో కూడా ఫ్రీ బస్, ఆడబిడ్డ నిధి, నిరుద్యోగ భృతి వంటి పథకాలకు ఒక్క రూపాయి కూడా కేటాయించకపోగా, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ పథకాలకు అరకొర నిధులు కేటయించి అమలు చేయడంపైనా ప్రజల్లో అనుమానాలు రేకెత్తిస్తున్నారు. 50 ఏళ్లు దాటిన బీసీలకు పింఛన్ ఇస్తామని మాట తప్పారు. అందుకే చంద్రబాబును నమ్మితే పులి నోట్లో తల పెట్టడమేనని, ఎన్నికల ముందు జగన్ చెప్పిన మాటలు ఇప్పుడు నిజమవుతున్నాయని మార్గాని భరత్ గుర్తు చేశారు.

## ఓ నాటకం

గురయ్యారనే వార్తలొచ్చిన సంగతి తెలిసిందే. దీంతో.. వెంటనే స్పందించిన రాజంపేట సబ్ జైలు సిబ్బంది ఆయనను స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ సమయంలో వైద్యులు పోసానికి పరీక్షలు నిర్వహించారని అంటున్నారు. ఈ సందర్భంగా సీఐ సంచలన వ్యాఖ్యలు చేశారు. అవును... అన్నమయ్య జిల్లా రాజంపేట సబ్ జైలులో ఉన్న సినీనటుడు పోసాని కృష్ణమురళి స్వల్ప అస్వస్థతకు గురయ్యారని చెప్పడంతో ఆయనను స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. దీనిపై రైల్వే కోడూరు రూరల్ సీఐ వెంకటేశ్వర్లు మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా కడుపు నొప్పి అని పోసాని నాటకం ఆడారని ఆయన తెలిపారు.

## చంద్రబాబు ఒంటరేనా ?

మవుతున్నాయి. ఐదు దక్షిణాది రాష్ట్రాలకు నాలుగు రాష్ట్రాల సీఎంలు చేతులు కలిపేలా అడుగులు వేస్తుండగా, ఈ కూటమికి దూరంగా ఒంటరిగా ఏపీ సీఎం చంద్రబాబు మిగిలిపోనున్నారని అంటున్నారు. భౌగోళికంగా ఏపీ దక్షిణాది రాష్ట్రాల్లో చాలా కీలకంగా ఉంది. కర్ణాటక, తమిళనాడు, తెలంగాణతో సరిహద్దులు పంచుకుంటున్న ఏపీలో పాలక పార్టీ రాజకీయంగా మిగిలిన రాష్ట్రాలతో సత్సంబంధాలనే కొనసాగిస్తోంది. అయితే ఇటీవల చోటుచేసుకుంటున్న పరిణామాలతో ఆ బంధాలు ప్రభావితమవుతాయా? అనే ఆందోళన వ్యక్తమవుతోంది. ముఖ్యంగా లోక్ సభ స్థానాల పునర్విభజన జరిగితే దక్షిణాది రాష్ట్రాల్లో గణనీయంగా సీట్లు తగ్గిపోతాయనే ఆవేదన రోజు రోజుకు పెరిగిపోతోంది. కర్ణాటక, తెలంగాణ, తమిళనాడు ముఖ్యమంత్రులు ఈ విషయమై ఇప్పటికే తమ ఆందోళనను వ్యక్తం చేశారు. దక్షిణాదికి ప్రాధాన్యం తగ్గించేలా కేంద్రం వ్యవహరిస్తోందని విమర్శిస్తున్నారు. అదే జరిగితే ప్రజల నుంచి తిరుగుబాటు ఎదుర్కోక తప్పదని హెచ్చరిస్తున్నారు. తాజాగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, అంతకుముందు కర్ణాటక సీఎం సిద్దరామయ్య ఈ విధంగానే ప్రకటనలు చేశారు. తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ కూడా పార్లమెంట్ స్థానాల డీలిమిటేషన్ పై అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. అయితే ఇటీవల తమిళనాడులో పర్యటించిన కేంద్ర హోంమంత్రి అమిత్ షా దక్షిణాది రాష్ట్రాల ఆందోళన అనవసరమని సర్ది చెప్పేప్రయత్నం చేశారు. ఇదేసమయంలో అమిత్ షా వ్యాఖ్యలను కోట్ చేస్తూ కర్ణాటక సీఎం సిద్ధరామయ్య అనేక అనుమానాలను వ్యక్తం చేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో దక్షిణాది రాష్ట్రాలు ఏకమవ్వాలంటూ సిద్ధూ పిలుపునిచ్చారు. దక్షిణాదిలోని ఐదు రాష్ట్రాల్లో తమిళనాడులో డీఎంకే, కేరళలో సీపీఎం, కర్ణాటక, తెలంగాణల్లో కాంగ్రెస్ పాలిస్తున్నాయి. ఈ నాలుగు రాష్ట్రాలు ఇండి కూటమి పార్టీలే. ఇక మిగిలిన రాష్ట్రం ఏపీలో ప్రస్తుతం ఎన్డీఏ కూటమి అధికారంలో ఉంది. ప్రస్తుత విధానంలో నియోజకవర్గాల పునర్విభజన జరిగితే ఏపీలో కూడా ఐదు నుంచి ఆరు స్థానాలు తగ్గిపోయే అవకాశాలు ఉన్నాయంటున్నారు. అయితే కేంద్ర ప్రభుత్వంలో ఏపీలోని కూటమి కూడా భాగస్వామ్యం కావడంతో సీఎం చంద్రబాబ కానీ, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కానీ పెదవి విప్పలేకపోతున్నారు. దీంతో దక్షిణాది రాష్ట్రాల్లో ఏపీ, ప్రధానంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ఒంటరి వారు అవుతారా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సీనియర్ నేతగా ముఖ్యమంత్రి చంద్రబాబుకు దక్షిణాదిలో గుర్తింపు ఉంది. ఆయన సీఎంగా ఉంటూనే సమర్థంగా జనాభా నియంత్రణ విధానాలు పాటించారు. అవి సత్ఫలితాలు ఇచ్చాయని చెబుతుంటారు. అయితే అదే చంద్రబాబు భవిష్యత్ ను దృష్టిలో పెట్టుకుని జనాభా నియంత్రణకు ఫుల్ స్టాప్ పెట్టి.. కొత్తగా జననాలు పెరిగేలా ప్రోత్సహించాలని నిర్ణయం తీసుకున్నారు. తన జనాభా నియంత్రణ పాలసీని పునఃసమీక్షించుకున్న చంద్రబాబు.. డీలిమిటేషన్ లో దక్షిణాదికి జరగబోయే అన్యాయంపై మాట్లాడటం లేదని విమర్శలు ఎదుర్కొంటున్నారు.

## అతిరథులు రంగంలోకి

శాతం మేర పెరుగుదల అన్న మాట. అదే విధంగా బీహార్ లో చూస్తే ప్రస్తుతం 40 లోక్ సభ సీట్లు ఉంటే అవి 70 దాకా పెరుగుతాయని అంటున్నారు. ఇది 60 శాతం మేర పెరుగుదల అన్న మాట. మధ్యప్రదేశ్ లో ప్రస్తుతం 29 సీట్లు ఉంటే అవి 47కి పెరుగుతాయని అంటున్నారు. ఇవి కూడా యాభై శాతానికి కంటే ఎక్కువే అని అంటున్నారు. మహారాష్ట్రలో 48 నుంచి 68కి సీట్లు పెరుగుతాయని చెబుతున్నారు. అంటే 50 శాతం కంటే ఎక్కువ ఇక్కడ కూడా పెరుగుతున్నట్లుగా లెక్క వేస్తున్నారు. రాజస్థాన్ లో 25 నుంచి 44 కి పెరుగుతున్నాయి. ఇక్కడ కూడా అరవై అయిదు శాతం దాకా సీట్లు పెరుగుతున్నాయని అంటున్నారు. ఇక కర్ణాటకలో తీసుకుంటే 28 నుంచి 36కి మాత్రేమే ఈ పెరుగుదల ఉంటుంది. అంటీఅ కేవలం 20 శాతం మాత్రమ పెరుగుదల అన్న మాట. ఇక తమిళనాడులో 39 సీట్లు ఉంటే జస్ట్ రెండు మాత్రమే పెరిగి 41గా ఉంటాయన్న మాట. తెలంగాణాలో ఇపుడు 17 సీట్లు ఉంటే మూడు పెరిగి అవి 20కి వస్తాయని అంటున్నారు. ఏపీలో 25 ఉంటే అక్కడ కూడా 3 పెరిగి 28కి పెరుగుతాయని చెబుతున్నారు. ఈ విధంగా చూస్తే కనుక దారుణంగా దక్షిణాది రాష్ట్రాలు జనాభా ప్రాతిపదికన చేసే డీ లిమిటేషన్ తో నష్టపోతున్నాయని అంటున్నారు. దీని మీద ఎన్డీయే కూటమి మిత్రులు అయిన చంద్రబాబు పవన్ కళ్యాణ్ ఇపుడు గట్టిగా నిలిచి ప్రశ్నించకపోతే మాత్రం మరో యాభై ఏళ్ళ పాటు ఈ రాష్ట్రాలలో సీట్లు మళ్ళీ పెరిగేది ఉండదు. అలా ఒక కీలకమైన తరం నష్టపోతుందని అంటున్నారు.

### రామచంద్రపురం డివిజన్ వాహనదారులకు

# ఐజి,ఎస్పీ ఆదేశాల మేరకు డిఎస్పి హెచ్చరికలు

- 2019 కొత్త వాహన మోటారు సవరణ చట్టం ప్రకారం ట్రాఫిక్ ఉల్లంగనలకు జరిమానాలు
- మైనర్లు బండి నడిపినా, ఇచ్చినా కఠిన చర్యలు
- గతంలో కంటే అధికంగా చలానులు విధించబడును
- భారీ వాహనాలుకూ అదే విధంగా ఉంటాయి
- చట్టాలను ఉల్లంగించిన యెడల నూతనంగా కేంద్రం ప్రవేశపెట్టిన చట్టాల ప్రకారం జరిమానా



**రామచంద్రపురం నియోజకవర్గం, విశ్వం వాయిస్ న్యూస్ :** రామచంద్రపురం సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ సబ్ డివిజన్ లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పీ రఘువీర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన మోటార్ వాహనాల చట్టం ప్రకారం వాహనాలను నడిపే వారు వాహన చట్టాలను ఉల్లంగించిన యెడల నూతనంగా ప్రవేశపెట్టిన చట్టాల ప్రకారం జరిమానా మరియు జైలు శిక్ష విధించడం జరుగుతుందన్నారు. 2019 కొత్త వాహన మోటారు సవరణ చట్టం ప్రకారం ట్రాఫిక్ ఉల్లంగనలకు జరిమానాలు గణనీయంగా పెంచబడి గతంలో కంటే కటినంగా మారాయని తెలిపారు. ఈ చట్టం మార్చి 1 తేదీ నుండి అమలులోకి రావడం జరుగుతుందని అన్నారు. ఈ విషయం వాహన దారులు గమనించి ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటిస్తూ,ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించడం జరిగింది. భద్రతా వారోత్సవాల కార్యాక్రమాలలలో ర్యాలీలు,అవగాహన సదస్సులు నిర్వహించి విద్యార్థులకు, వాహన దారులకు,ప్రజలకు అవగాహన కల్పించడం జరిగిందని, అందులో ముఖ్యంగా హెల్మెట్ ధరించి ద్విచక్ర వాహనాలను నడపాలని, అలానే వాహనాలు నడిపెటప్పుడు సెల్ ఫోన్ వినియోగించరాదని హెచ్చరిస్తూ మరి ముఖ్యంగా మద్యం సేవించి వాహనాలు నడపరాదని,తగిన వేగంతో వాహనాలను నడపాలని సూచించడం జరిగింది.ప్రామాదాల వలన ఎన్నో కుటుంబాలు రోడ్డునపడి జీవన విధానము తలక్రిందిలవుతుందని, కాబట్టి వాహనాలు నడిపెటప్పుడు ఎవరి రక్షణ వారే కల్పించుకుని జాగ్రత్తగా వాహనాలు నడుపుతూ ఎదుటి వారి ప్రాణాలను కూడా దృష్టిలో ఉంచుకొని వారిని రోడ్ ప్రమాదలా బారినుండి రక్షించాలని సూచించడం జరిగింది. అయితే ఎవరైనా డ్రైవింగ్ లైసెన్సు లేకుండా నడుపుతున్నట్లయితే 5 వేల రూపాయిల వరకూ జరిమానా విధించడం జరుగుతుందని, అలానే లైసెన్స్ లేనివానికి వాహనము నడుపుటకు అనుమతించిన యెడల వారికి కూడా 5 వేల వరకూ జరిమానా విధించబడుతుందని తెలుపారు. ఇక మధ్యం మరియు మాదక ద్రవ్యాలు సేవించి వాహనమును నడిపినట్లయితే మొదటి సారి 10 వేల రూపాయిల జరిమానా,ఆరు నెలల జైలు శిక్ష పడే అవకాశం ఉందన్నారు.ఇలా పదే పదే జరిగేతే అపరాధం కోసం 15 వేల రూపాయిలుతో 2 సంవత్సరాల వరకూ జైలు శిక్ష విధించడం జరుగుతుందని తెలిపారు. హెల్మెట్ ధరించకుండా మోటార్ వాహనాన్ని నడుపినట్లయితే వెయ్య రూపాయిల జరిమానా విధించడం జరుగుతుందన్నారు. 4 విలర్స్ విషయానికి వస్తే సీట్ బెల్ట్ ధరించకుండా వాహనాన్ని నడిపినట్లయితే 1000 రూపాయిల జరిమాన విధించడం జరుగుతుందన్నారు. ఇక మైనర్లు వాహనాలను నడిపితే 5 వేలు, నిర్లక్ష్యంగా ప్రామాధకరంగా వాహనాలను నడిపితే మొదటి సారి 15 వందలు, రెండవసారి 10000 వరకూ జరిమానా విధించడం జరుగుతుందని హెచ్చరికలు జారిచేసారు. భారీ వాహనాలకు మొదట 2 వెలు, రెండవ సారి 10 వెలు, అంతకన్నా ఎక్కువగా సార్లు పట్టుబడితే 3 సంవత్సరములలోపు జైలు శిక్ష విధించబడున్నారు. రేసింగ్ మరియు వేగంతో వాహనాలను నడిపిన యెడల 5 వెలు,రెండొవ సారి 10 వెలు అలానే రిజిస్ట్రేషన్ లేని వాహనాలు నడిపినట్లయితే మొదటి సారిగా 2 వెలు,తదుపరి 5 వెలు,అదే విధంగా భారి వాహనాలకు 5 నుండి 10 వెలు ఉంటుందన్నారు. బండికి నంబర్ ప్లేట్ లేనట్లు అయితే 3 వందలు నుండి రు.750 అదేవిధంగా భారీ వాహనాలకు మొదటిసారి 600 నుండి 1500 వరుకు ఉంటుందని,ఇన్సూరెన్స్ లేని వాహనాలుకు 2 వెలు 4 వేల జరిమానా అని, అయితే భారీ వాహనాలుకు కూడా అదేవిధంగా జరిమానా విధించబడునని తెలిపారు. కావున వాహన దారులు మరియు ప్రజలు కొత్త మోటారు వాహన చట్టాల నియమ నిబంధనల ప్రకారం వాహనాలను నడుపుతూ,తగు జాగ్రత్తలు పాటించాలని హెచ్చరిస్తూ,తగు జాగ్రత్తలు తెలుపుతూ ప్రజా ప్రాణాలు కాపాడే బాధ్యత మన అందరి మీద ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ రఘువీర్‌తో పాటు సిఐ వెంకటనారాయణ, ఎస్ఐ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

### ఎందరో పోరాట యోధుల ప్రాణ త్యాగమే

## ఎమ్మార్పీఎస్ వర్గీకరణ ఫలితం



**రాయవరం, విశ్వం వాయిస్ న్యూస్:** ఎందరో పోరాట యోధుల ప్రాణదానమే నేటి ఎమ్మార్పీఎస్ ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ ఫలితమని ఆ త్యాగధనుల ప్రాణ త్యాగాలను స్మరించుకుంటూ మార్చి ఒకటో తేదీన మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవం జరపాలని మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు ఆంధ్రప్రదేశ్ ,తెలంగాణ రాష్ట్రాలలో ప్రతి ప్రాంతంలోనూ ఈ కార్యక్రమాలు చేపడుతున్నామని ఎమ్మార్పీఎస్ జిల్లా కమిటీ సభ్యులు లంక చందు తెలిపారు. మండల కేంద్రమైన రాయవరం గ్రామంలో శనివారం మాదిగల రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో మాదిగల అమరవీరుల సంస్మరణ దినోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు మాట్లాడుతూ ఆశయసాధనలో అసువులు బాసిన మాదిగ అమరవీరుల గూర్చి వర్గీకరణ ఫలాలు అనుభవిస్తున్న రాబోయే తరాలకు తెలియాలని వారి పోరాట ఫలితమే మన అనుభవిస్తున్న రిజర్వేషన్లని తెలియచెప్పడానికి వేదికగా మారిందన్నారు, ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చందమళ్ళ రామకృష్ణ మందపల్లి కొండలరావు, చంద్రమళ్ళ సంజయ్ రాజు, చంద్రమళ్ళ సునీల్, కందుకూరి గంగరాజు, చంద్రమళ్ళ అబ్బులు, గొర్త శేఖర్ గ్రామ, మండల ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### విద్యార్థులారా ఆత్మవిశ్వాసమే

# మీ విజయం..అదే మా ఆనందం

- మానసిక ఒత్తిడిని జయిస్తే మంచి ఫలితాలు అవే వస్తాయి
- టెన్త్ విద్యార్థులకు పెన్నులు,స్టడీ మెటీరియల్ పంపిణీ
- పేద విద్యార్థులకు అండగా సత్యం వాసంశెట్టి ఫౌండేషన్



**రామచంద్రపురం నియోజకవర్గం, విశ్వం వాయిస్ న్యూస్ :** విద్యార్థులు మానసిక ఒత్తిడిని జయించి పదో తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణులు కావాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పిలుపునిచ్చారు. రామచంద్రపురం శ్రీ కృత్తివెంటి పేర్రాజు పంతులు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో టెన్త్ విద్యార్థుల్లో పరీక్షల పట్ల భయం,ఆందోళన తగ్గించి వారిలో ఆత్మవిశ్వాసం పెంపొందించి విద్యార్థుల విజయం కోరుతూ సంకల్ప్ - 2025 పేరుతో సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మోటివేషన్ సమావేశంలో ముఖ్య అతిథిగా మంత్రి సుభాష్ పాల్గొని మాట్లాడారు.విద్యార్థులు పరీక్షలు అనే భయాన్ని విడనాడి మానసిక ప్రశాంతతను పొందడం ద్వారా,ఉన్నత ఫలితాలు సాధించవచ్చని సూచించారు.ఆర్థికంగా ఇబ్బందులు పడుతూ చదువుకోలేని పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం,పలు సేవా కార్యక్రమాలు అందిస్తున్న ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యంను మంత్రి సుభాష్ ఈ సందర్భంగా అభినందించారు.ఇప్పటికే 18 మంది పేద విద్యార్థులను దత్తత తీసుకుని ఉన్నత చదువులు చదివిస్తున్నారని ఫౌండేషన్ సేవలను కొనియాడారు.మంచి ఉత్తీర్ణత శాతం సాధించిన పేద విద్యార్థులను తాను చదివిస్తానని ఈ సందర్భంగా మంత్రి సుభాష్ హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యతనిస్తూ బడ్జెట్లో నిధులు కేటాయించిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు.సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ పదో తరగతి విద్యలో వచ్చిన మార్కులు విద్యార్థుల భవిష్యత్తును నిర్ణయిస్తుందని, పరీక్షల పట్ల భయాందోళనలు వీడి మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. రామచంద్రపురం నియోజవర్గంలో టెన్త్ పరీక్షల్లో మొదటి మూడు స్థానాల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన ముగ్గురు విజేతలకు లాప్టాప్ లు బహుమతిగా అందజేస్తామని ప్రకటించారు.తమ ఫౌండేషన్ ద్వారా ఇప్పటిదాకా 9 జాబ్ మేళాలు నిర్వహించి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించమన్నారు.అలాగే డీఎస్సీ ఉచిత కోచింగ్ నిర్వహించి,పేద



విద్యార్థుల్లో నిరుద్యోగ నిర్మూలనకు కృషి చేస్తున్నామన్నారు. ప్రార్థించే పెదవుల కన్నా సహాయం చేసే చేతులు మిన్న అనే నినాదంతో తమ ఫౌండేషన్ సేవలు విస్తృతం చేస్తున్నామన్నారు. ప్రముఖ మోటివేషనల్ స్పీకర్ డి.సాయిశ్రీ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు పరీక్షల పట్ల ఉన్న సందేహాలు నివృత్తి చేశారు. అనుకూల ఆలోచనలు,మానసిక ప్రశాంతత,యోగ ధ్యానం, ప్రణాళిక బద్ధంగా చదువుకోవాలని పలు సూచనలు చేశారు. అనంతరం విద్యార్థుల విజయం కోరుతూ అయినవిల్లి వినాయకుడి గుడిలో పూజలు చేసిన పెన్నులు,స్టడీ మెటీరియల్ ను,మంత్రి సుభాష్, ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం, విద్యాశాఖ అధికారుల చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో డివైఈవో రావ్ లక్ష్మణ్ మూర్తి, ఎంఈఓలు తాడి వీర రాఘవరెడ్డి, వాసంశెట్టి నాగేశ్వరి, నాయుడు మాస్టర్, రాంబాబు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### 14న పిఠాపురంలో జనసేన 12వ ఆవిర్భావ సభ

**కాకినాడ , విశ్వం వాయిస్ న్యూస్ :** ఈ నెల 14వ తేదీన పిఠాపురం నియోజవర్గంలోని చిత్రాడ గ్రామంలో జనసేన పార్టీ 12వ ఆవిర్భావ సభను అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు. దీనికి సంబంధించిన ఏర్పాట్లపై శనివారం కాకినాడ కొళాయి చెరువు ఆవరణలో ఉన్న కళాక్షేత్రంలో సభను నిర్వహించారు. ఈ సభకు రాష్ట్ర పౌరసరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్ ముఖ్య అతిథిగా హాజరై సభ నిర్వహణ తీరు తెన్నులు ఏర్పాట్లు గురించి వివరించారు. ప్రభుత్వంలో ఉంటూ పార్టీని బలోపేతం చేసే దిశగా ఈ సభ ఉంటుందని ఆయన చెప్పారు. పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ విశాల హృదయం ఉన్న జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆలోచన విధానాలను అనుసరించి ఈ సభను ప్రజాహితంగా నిర్వహిస్తామన్నారు.

# సేవా మూర్తి పచ్చిమాల బాబ్జికి ఘన నివాళి




**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** సేవా మూర్తి అడ్వకేట్ సోషల్ వర్కర్ పచ్చిమాల బాబ్జి ఫిబ్రవరి నెల 17 హఠాత్ మరణం విధితమే. బౌద్ధ సంప్రదాయం ప్రకారం పుణ్యాను మోద పథగామీ కార్యక్రమం అమలాపురం మండలం వన్నె చింతలపూడి అంబేద్కర్ నగర్ నందు నిర్వహించారు. ముందుగా బాబ్జి సతీమణి చంద్రకాంతం తన భర్త బాబ్జి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పూజా కార్యక్రమాన్ని ఉపాసక శ్రీరాములు ఆధ్వర్యంలో నిర్వహించారు. కుటుంబ సభ్యులతో దమ్మ వందనాలు, పుణ్యాను మోదం దీక్ష ధ్యానం జరిపించారు. అనంతరం శ్రీరాములు కుటుంబ సభ్యులకు, బంధుమిత్రులకు గ్రామస్తులకు ఓదార్పును కలగజేసే బుద్ధుని ప్రవచనాలను వివరించారు. అనంతరం బుద్దిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా అమలాపురం వారి ఆధ్వర్యంలో పెనుమల సుధీర్ అధ్యక్షతన సభను నిర్వహించారు, బుద్ధిష్టి సొసైటీ ఆఫ్ ఇండియా సభ్యులు మాట్లాడుతూ బాబ్జి ప్రతిష్టతను ప్రజలకు వివరించారు. మహానేత సేవ మూర్తి బాబ్జి మరణం తీవ్రమైన నష్టాన్ని కలుగజేస్తుందని అన్నారు. ఆయన ఘన కీర్తిని కొనియాడారు, బాబ్జి ఆశయాలను ముందుకు నడపడమే ఆయనకు మనం ఇచ్చే ఘనమైన నివాళి అని తెలిపారు. ముందుగా సభా ప్రాంగణ%శీ%లో ప్రముఖులు పెద్దలు ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులు మరియు బాబ్జి అభిమానులు బాబ్జి జీవిత చరిత్ర ఉద్యమపోరాటాలను ఏ. వి ఆడియోరూపంలో ప్రదర్శించారు, రచయిత మాగాపు ఈశ్వరరావు,శరత్ లు బాబ్జి కోసం ప్రత్యేక పుస్తక సంచికలు బి.ఎస్. ఐ వారి చేతుల మీదుగా ఆవిష్కరించి ప్రజలకు అందించారు. మానవ హక్కుల సంఘం అమలాపురం వారు బాబ్జి



జీవిత చరిత్ర ఘట్టాలను బాబ్జి తో వారి కరపత్రం ద్వారా ప్రజలకు అందచేశారు. ఈ కార్యక్రమంలో కుమారులు వీర ప్రతాప్, అంబేద్కర్ మనవడు లెనిన్ బాబ్జి, మేనల్లుడు పరమట భీమ మహేష్, నాయకులు మాజీ ఐఏఎస్ పిఎస్ఎన్ మూర్తి జంగా బాబురావు, పరమట శ్యామ్‌కుమార్, రఘుబాబు, కరెం వెంకటేశ్వరావు, భీమారావ్, సురేష్ బాబు తిరుపతిరావు, ఉమా మహేశ్వరావు మరియు దళిత సిపిఎం పార్టీ నేతలు, బీఎస్పీ పార్టీ నేతలు,రాజకీయ నాయకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పవిత్ర రంజాన్ మాసం

- కాంతులతో ముస్తాబైన మజీద్‌లు

**మండపేట టౌన్, విశ్వం వాయిస్ న్యూస్:** ముస్లింలు అత్యంత పవిత్రంగా భావించే రంజాన్ ఉపవాస మాసం ఆది వారం నుండి ప్రారంభం కానుంది. ఇస్లాం క్యాలెండర్ ప్రకారం శనివారం సాయంత్రం నెలవంక రాకతో రంజాన్ నెల ప్రారంభం అయింది. తొలి రోజు ఉపవాసం ఆదివారం తెల్లవారుజామున ఆరంభిస్తారు. నెల రోజులు పాటు భక్తి శ్రద్ధలతో కఠిన ఉపవాస దీక్షలు ముస్లింలు చేపడతారు. ఉభయ గోదావరి జిల్లాలో రంజాన్ సందడి నెలకొంది.




ఆయా మసీదుల్లో విధ్యుత్ కాంతుల తో మజీత్‌లు ముస్తాబయ్యాయి. శనివారం రాత్రి నుండే తరావి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తున్నారు. మండపేట పరిసర ప్రాంతాలైన ద్వారపూడి, ఏడిద, కేశవరం, మండపేట పట్టణంలో కలువపువ్వు సెంటర్‌లో ఉన్న జామియా మజీత్, హంజా మజీత్, అల్ అమీన్ మజీత్, తదితర ప్రాంతాల్లో ముస్లింలు ఉపవాస దీక్షలు ఆచరించనున్నారు.



### చెరుకూరి సాయిరాంకి పుట్టినరోజు
## శుభాకాంక్షలు తెలిపిన బుల్లియ్య

**అంబాజీపేట, విశ్వం వాయిస్ న్యూస్:** డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం పట్టణానికి చెందిన రాష్ట్ర తెలుగు యువత ప్రధాన కార్యదర్శి చెరుకూరి సాయిరాంకు పుట్టినరోజు సందర్భంగా పుల్లేటికుర్రు గ్రామానికి చెందిన ఎన్టీఆర్ యువసేన అధ్యక్షులు వక్కలంక బుల్లియ్య జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా బుల్లియ్య మాట్లాడుతూ యువకుడైన సాయిరాం తెలుగుదేశం పార్టీలో మరిన్ని ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షించారు.



### శ్రీ మందేశ్వర స్వామి వారి దేవస్థానం
## పోటెత్తిన భక్తజన సందోహం వచ్చిన ఆదాయం

**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, కొత్తపేట మండలం, మందపల్లి గ్రామంలో వేంచేసియున్న శ్రీ మందేశ్వర స్వామి వారి దేవస్థానం నందు శనివారం తైలాభిషేకములు ద్వారా రూ.99,040/-లు మరియు అన్న ప్రసాదం విరాళాలుగా రూ.19,6,95/-లు మొత్తం వెరసి రూ.1,18,7,35/- ఆదాయం వచ్చిందసి నల్లం సూర్య చక్రధర రావు,ఉప కమిషనర్ మరియు కార్య నిర్వహణాధికారి తెలియజేశారు.



### మాదిగ వర్గీకరణ పోరులో ప్రాణాలర్పించిన
## అమరవీరులకు ఘన నివాళులు



**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్:** మాదిగ వర్గీకరణ పోరులో అసువులు బాసిన అమరవీరులకు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కముజు శ్రీనివాస్ ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ సెంటర్ వద్ద ఘన నివాళులర్పించడమైనది. ఈ సందర్భంగా జాతి కోసం వారి చేసిన సేవలను స్మరించుకున్నారు. ముఖ్యంగా మాదిగ వర్గీకరణ కోసం వారి చేసిన పోరాటం మరువలేనిదని ఈరోజు వర్గీకరణ దిశగా అడుగులు ముందుకు పడటానికి వారి యొక్క పోరాట ఫలితమేనని భావిస్తూ అమరవీరులకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తొత్తరమూడీ శ్రీను, ఉందుర్తి మోహన్‌రావు, ఉంగ్రాజ వరపు చిన్న, కముజు నాగు, సిర్రా నాగేశ్వరరావు, సిద్దుల కృపానందం, నవుంగ్రి ధనరాజు ఉందుర్తి నాగేశ్వరరావు, తొత్తరమూడి వెర్రిబాబు కముజు ప్రవీణ్ కముజు ఆకాష్ తొత్తరమూడి గణేష్ ఉందుర్తి బన్నీ, ఉందుర్తి దిలీప్ వంగలపూడి పజ్వల్ మల్లిపూడి వెంకటరమణ తదితర మండల ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




## జాతీయ విజ్ఞాన శాస్త్ర ప్రదర్శనలో విద్యార్థిని విద్యార్థులు
### సృజనాత్మకతను వెలికి తీసిన విజ్ఞాన ప్రదర్శన



**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్:** ప్రియదర్శినీ బాలవిహార్ లో జాతీయ విజ్ఞాన శాస్త్ర ప్రదర్శనలో పిల్లలు ఎంతో శ్రద్ధాసక్తులతో పాల్గొన్నారు. తల్లిదండ్రులు, టీచర్లు ప్రదర్శనాంశాల తయారీలో పిల్లలకు సహకరించారు. సైన్స్ ఎగ్జిబిషన్లంటే పిల్లలందరికీ ఇష్టంగా ఉంటుంది. పిల్లలు వాళ్ళు ఆకళింపుచేసుకున్న రీతిలో వివిధ అంశాలను తయారు చేసే క్రమంలో స్కేలుతో కొలతలు చూసుకుంటూ, పెన్సిల్‌తో గీతలు గీసుకుంటూ అట్టలను, పేపర్లను చాకులతోనూ, కత్తెర్లతోనూ వాళ్ళకు కావలసినట్టు ఎలా మలచుకోవాలో నేర్చుకుంటారు. జిగురుతో వాటిని అతుకుతూ, వాళ్ళకు కావలసిన రూపం వచ్చేవరకు చాలా కృషి చేస్తారు. ఆపై వాటికి రకరకాల రంగులు వేయడం చేస్తారు. సైన్స్ ఎగ్జిబిషన్లు పిల్లలలో వివిధ పని నైపుణ్యాలను పెంచుతాయి.ఇలా ఏటేటా అనేక వస్తువులను తయారు చేసే క్రమంలో పిల్లలు అనేక నైపుణ్యాలను నేర్చుకోవడంతో బాటు శ్రమ విలువ, వస్తువుల విలువ కూడా తెలుసుకుంటూ ఎదుగుతారు.ఏవేవో చేయాలనే వాటిని గురించి అందరికీ చెప్పాలనే ఆలోచన పిల్లలకు చిన్ననాటి నుండి అనిపించేలా ఈ సైన్స్ ఎగ్జిబిషన్లు చేస్తాయి.పిల్లలలో పలు నైపుణ్యాలకు పునాదులు వేస్తాయి. ఒక తరం తాను నేర్చుకున్న నిర్మాణ కౌశలాన్ని తన తర్వాతి తరం వారికి అందివ్వండం వల్ల జరిగే ప్రగతే చరిత్ర. అని ఇ. హెచ్.కార్ అనే ప్రముఖ చరిత్ర కారుడు చెప్పినది ఇక్కడ అక్షరాలా అన్వయమౌతుంది. ఈ సత్యాన్ని నమ్మిన ప్రియదర్శినీ బాలవిహార్ శాస్త్ర సాంకేతిక రంగాల విశిష్టతలు పిల్లలకు చిన్ననాటి నుండి అనుభవ పూర్వకంగా అర్థమయ్యేలా తప్పనిసరిగా సైన్స్ ఎగ్జిబిషన్లు నిర్వహిస్తూ ఉంటుంది. సాధ్యమైనంత ఎక్కువమంది పిల్లలు పాల్గొనేలా చేస్తుంది. మానవ శరీరం, గుండె, ఊపిరితిత్తులు, మూత్రపిండా లు, కన్ను, చెవి, నాలుక, జీర్ణ వ్యవస్థ, జీవ వైవిధ్యం, జన్యు నిర్మాణం తదితర అంశాలను తెలిపే నమూనాలు,చిత్రాలు ప్రదర్శించారు. రోడ్డు జల వాయు వాహనాలు, ట్రాఫిక్ సమస్యలు పరిష్కారాలు, వాక్యూమ్ క్లీనర్ పనిచేసే విధానం, విద్యుత్ సరఫరా విధానం పనిచేసే నమూనాలు ప్రదర్శించారు. భూకంపాలు మరియు అగ్ని పర్వతాలు ఏర్పడే విధానం, న్యూక్లియర్ పవర్ పాయింట్ పనిచేసే విధానము, పిన్ హెూల్ కెమేరా పనిచేసే విధానం, మైక్రో స్కోపుల్లోని వివిధరకాలు, గాలిమరల్లో రకాలు, వాయు మరియు జల కాలుష్య నివారణ మార్గాలు తదితర విషయాలెన్నో ఈ విజ్ఞాన ప్రదర్శనలో చోటు చేసుకు న్నాయి. విద్యార్థినీ విద్యార్థులు, ఉపాధ్యాయ బృందము, యాజమాన్యం ఎంతో శ్రద్ధాసక్తులతో ఈ కార్యక్రమ నిర్వాహణలో భాగస్వాములయ్యారు అని తెలియజేశారు.





### కోనసీమ తిరుపతి శ్రీ వాడపల్లి వెంకటేశ్వర స్వామి దేవస్థానం
## పోటెత్తిన జన సందోహం
### - ఆదాయ వివరాలు



**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్:** శ్రీ స్వామి వారి సన్నిధిలో ఆదాయ వివరములు ప్రత్యేక దర్శనం (50/-) టిక్కెట్లు 15110 విశిష్ట దర్శనం (200/-) టిక్కెట్లు 6792 వేదాసిర్వచనం (1,116/-) టిక్కెట్లు 1103 సుప్రభాతం దర్శనం టికెట్లు 45 తులాభారం టిక్కెట్లు 12 కళ్యాణ కట్ట టిక్కెట్లు 437 లడ్డు ప్రసాదం విక్రయిం 33723 పులిహెూర ప్రసాదం విక్రయిం 7197 నిత్య అన్నదాన కార్యక్రమం నిమిత్తం 2,37,511/- లు శాశ్వత అన్నదాన కార్యక్రమం నిమిత్తం 83,045/- లు గోశాల విరాళం ద్వారా 3,144/- లు లడ్డూ కవర్లు విక్రయిం ద్వారా 1,480/- శ్రీ స్వామి వారి ప్రత్యేక దర్శనం ద్వారా వచ్చిన రుసుము 7,55,500/- లు శ్రీ స్వామి వారి విశిష్ట దర్శనం ద్వారా వచ్చిన రుసుము 13,58,400/- లు శ్రీ స్వామి వారి వేదాసిర్వచనం ద్వారా వచ్చిన రుసుము 12,30,948/- లు శ్రీ స్వామి వారికి తులాభారం టిక్కెట్ల ద్వారా వచ్చిన రుసుము 600/- శ్రీ స్వామి వారి కళ్యాణ కట్ట టిక్కెట్ల ద్వారా వచ్చిన రుసుము 17,480/- శ్రీ స్వామి వారి సుప్రభాత టిక్కెట్లు విక్రయం ద్వారా వచ్చిన రుసుము 18,000/- శ్రీ స్వామి వారి లడ్డు ప్రసాదం విక్రయం ద్వారా వచ్చిన రుసుము 5,05,845/- శ్రీ స్వామి వారి పులిహెూర ప్రసాదం విక్రయం ద్వారా వచ్చిన రుసుము 91,630/- ఆన్లైన్ ద్వారా ఆదాయం1,27,566/- మొత్తం రుసుము రూ:44,31,149/-డిప్యూటీ కమిషనర్ మరియు కార్యనిర్వహణ అధికారి తెలియజేశారు.


## వాడపల్లి కొత్త బ్రిడ్జి నిర్మాణం చేయడం ఓ మధుర జ్ఞాపకం
### - కాలినడకన వాడపల్లి వెంకన్న సన్నిధికి టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యుడు రెడ్డి సుబ్రహ్మణ్యం

**కొత్తపేట, ఆత్రేయపురం, విశ్వం వాయిస్ న్యూస్:** కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయానికి వెళ్లేందుకు ప్రధాన పంట కాలువపై తన హయాంలో నిర్మించిన బ్రిడ్జి నేడు ఆలయానికి వెళ్లే భక్తులకు ప్రధాన మార్గంగా ఉపయోగపడుతోందని,ఈ బ్రిడ్జి నిర్మాణం చేయడం ఓ మధుర జ్ఞాపకమని టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యుడు రెడ్డి సుబ్రహ్మణ్యం అన్నారు. శనివారం ఆయన కొత్తపేటలోని తన స్వగృహం వద్ద నుంచి వాడపల్లి వేంకటేశ్వర స్వామి వారి ఆలయానికి కాలినడకన వెళ్లి స్వామి వారిని దర్శించుకుని మొక్కు తీర్చుకున్నారు.ఈ సందర్భంగా మార్గమధ్యంలో లొల్ల వద్ద కాలువపై ఉన్న కొత్త బ్రిడ్జిపై సేద తీరారు.ఈ సందర్భంగా అప్పటి బ్రిడ్జి నిర్మాణ జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. గతంలో వాడపల్లి వేంకటేశ్వరస్వామి వారి ఆలయానికి వెళ్ళడానికి లొల్ల గ్రామం మీదుగా వెళ్ళేందుకు ఒకటే బ్రిడ్జి ఉండేదన్నారు. ఇరుకైన ఈ వంతెనపై భక్తులు, వాహనాలు వెళ్ళేందుకు ఇబ్బందులు ఎదురయ్యేవన్నారు. దీంతో 2018 సంవత్సరంలో తాను శాసనమండలి ఇన్చార్జి చైర్మన్‌గా ఉన్న సమయంలో ఈ బ్యాంక్ కెనాల్‌పై బ్రిడ్జి నిర్మాణం కోసం ఎంతో కృషి చేశానని చెప్పారు. మోడరైజేషన్ నిధులు రూ.1.98 కోట్లు విడుదల చేయించి బ్రిడ్జి నిర్మాణం చేపట్టామన్నారు. ఈ వంతెన నిర్మించిన తర్వాత వాడపల్లికి వెళ్ళేందుకు విశాలమైన మార్గం అందుబాటులోకి వచ్చిందన్నారు. ఈ బ్రిడ్జి నిర్మాణంతో అందుబాటులోకి వచ్చిన కొత్త మార్గమే ఇప్పుడు ప్రధాన మార్గంగా మారిందన్నారు.ఉభయ తెలుగు రాష్ట్రాలతో పాటు దేశ నలుమూలల నుంచి ప్రతి శనివారం పెద్ద సంఖ్యలో వచ్చే ఆర్టీసీ బస్సులు, కార్లు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా గుడి వద్దకు చేరుకోవడానికి ఈ రోడ్డు, ఈ బ్రిడ్జి ఎంతగానో ఉపయోగపడుతున్నాయని అన్నారు. తద్వారా ఆలయానికి వచ్చే భక్తుల సంఖ్య భారీగా పెరిగిందన్నారు.భవిష్యత్తులో వాడపల్లి వెంకన్న ఆలయం మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.



## గుండె సమస్యతో బాధపడుతున్న వ్యక్తికి రూ.10వేలు ఆర్థికసాయం

**రాజోలు నియోజకవర్గం, విశ్వం వాయిస్ న్యూస్ :** సఖినేటిపల్లి మండలం సఖినేటిపల్లి సంజీవయ్య కాలనీలో గుండె సంబంధిత సమస్యతో బాధపడుతున్న తోటే షద్రక్ అనే వ్యక్తికి యేసు క్రీస్తు కృప సంఘము ద్వారా 10 వేల రూపాయలు ఆర్థిక సహాయం చెయ్యడం జరిగింది. ఈ ఆర్థిక సాయన్ని పాస్టర్ నవరత్నం జి.ఆనందరావు, జి రాజేష్, ఎన్ శ్యామసుందర్, సహదేవ్. తాడి చేతుల మీదగా అందజేశారు. అయితే ఈ సందర్భంగా ఇరువురు మాట్లాడుతూ కష్టాల్లో ఉన్నవారికి ఆర్థికంగా సహాయం చేస్తున్న సంస్థలన్నిటికీ ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలుపుతూ, ఎంత సంపాదించావు అన్నది కాదు మనకు వచ్చిన సంపాదనలో ఒక రూపాయి దానం చేశాము అన్నదే గొప్ప మనసు కలిగి ఉండటం చాలా విలువలుతో కూడిన అంశం అని అన్నారు. దేవుడు ఎక్కడో ఉండడు మన మధ్యలో, మనలో ఉంటాడని ఎందుకు అంటే ఆపదలో కష్టం వచ్చిన వాళ్ళని దేవుడు డైరెక్ట్‌గా వచ్చి సహాయం చేయడు కాని ఇలా మానవతా దృక్పథంతో వున్నా మనుషులు వల్లే సహాయం అందేలా చేస్తాడని అన్నారు.అందుకే మా వంతు సహాయం చెయ్యడం మా అందరికి చాలా సంతోషాన్ని ఇచ్చిందన్నారు.



## బీజేపీ జిల్లా పదాధికారులు, నూతన మండల అధ్యక్షుల సమావేశం



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** బీజేపీ పదాధికారుల సమావేశంలో పాల్గొన్న మధుకర్ బీజేపీ జిల్లా పదాధికారులు మరియు నూతన మండల అధ్యక్షుల సమావేశం అమలాపురం లో సత్యనారాయణ విలాస్ ఫంక్షన్ హాల్ లో అంబేద్కర్ కోనసీమ జిల్లా బీజేపీ అధ్యక్షులు అడబాల సత్యనారాయణ అధ్యక్షతన శనివారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర సంఘటన ప్రధాన కార్యదర్శి నూకల మధుకర్ జి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన పార్టీ లో నూతనంగా ఎన్నికైన బీజేపీ మండల అధ్యక్షులకు దిశా నిర్దేశం చేశారు. వారు మండలంలో చేయవలసిన కార్యక్రమాల గురించి వివరించారు. మండల కమిటీ పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయాలని సూచించారు . అనంతరం పార్టీ యొక్క సంస్థాగత సిద్ధాంతాల గురించి ఆయన వివరించారు. ప్రతి మండలంలోని అన్ని బూత్ కమిటీలు పూర్తి చేయాలని తెలిపారు. పార్టీ కోసం నిరంతరం కృషి చేయాలని నాయకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే మానేపల్లి అయ్యాజీ వేమా, జిల్లా ఇంచార్జ్ పోట్లూరి రామ్మోహన్ రావు ,జాతీయ కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు నల్లా పవన్ కుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలూరి సత్యానందం, జిల్లా పూర్వపు అధ్యక్షులు యాళ్ల దొరబాబు, , తమనంపూడి రామకృష్ణారెడ్డి, యువ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గనిశెట్టి అరవింద్, ఆకుల వీరబాబు, ఇల్ల సత్యనారాయణ, ఇల్ల వెంకటేశ్వరరావు, మోకా వెంకట సుబ్బారావు, చీకురుమెల్లి శ్రీనివాసరావు, చెల్లంగి త్రినాథ్, పలివెల రాజు, చెరుకూరి గోపాలకృష్ణ, యనమదల రాజ్యలక్ష్మి, ఆకుమర్తి బేబీ రాణి, చిలకమర్రి కస్తూరి, మోకా ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## అక్షయ ఆర్థిక సేవలు




**రావులపాలెం, విశ్వం వాయిస్ న్యూస్:** స్థానిక రావుపాలెం గ్రామానికి చెందిన మల్లి రెడ్డి సత్య కార్తికేయ వయస్సు 19 నెలలు బాబుకి ప్రమాదవశాత్తు వేడి నీళ్ళ మీద పడి శరీరం తీవ్రంగా కాలిపోయి ఇప్పుడు సురక్ష హాస్పిటల్ లో ట్రీట్మెంట్ జరుగుతుంది వాళ్ల నాన్నగారికి ట్రీట్మెంట్ చేయించుకునే స్థోమత లేక వైద్య ఖర్చులు నిమిత్తం అక్షయ సేవా సంస్థను ఆర్థిక సహాయం కోరగా సంస్థ నుంచి 10000 రూపాయలు అలాగే అక్షయ సేవా సంస్థ సభ్యుల ద్వారా బయట దాతలు ద్వారా 43 వేల రూపాయలు మొత్తం 53 వేల రూపాయలు ఈరోజు వాళ్ళ నాన్నగారికి అక్షయ సేవా సంస్థ సభ్యులు చేతుల మీదుగా ఇవ్వడం జరిగింది. దీనికి సహకరించిన అక్షయ సేవా సంస్థ సభ్యులకి అలాగే సభ్యుల ద్వారా సహాయం చేసిన దాతలకి పేరుపేరునా ధన్యవాదములు తెలియజేశారు.

### కూటమి ప్రభుత్వానికి
## ధన్యవాదాలు తెలిపిన మస్జిద్ కమిటీలు



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** ప్రభుత్వం ఇమామ్ మౌజన్‌ల జీతాలు విడుదల చేసిన నేపథ్యంలో ఎన్డీఏ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేసిన మస్జిద్ కమిటీలు, శనివారం నుంచి రంజాన్ నెల ప్రారంభం కానున్న సందర్భంగా ఎమ్మెస్సార్ కాలనీ మజ్జిదే చిస్టియాలో సమావేశమైన మసీదు ఇమాములు ఏపీ వక్ఫ్ బోర్డ్ సభ్యులు హాజీ ముకర్రం హుస్సేన్‌కు ధన్యవాదాలు తెలియజేశారు. 2025 26 బడ్జెట్లో ముస్లిం మైనార్టీలకు ఎన్డీఏ ప్రభుత్వం పెద్దపీట వేసిందని సుమారు 5434 కోట్ల రూపాయలు కేటాయించడం పట్ల ముకర్రం హుస్సేన్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, పురందేశ్వరి, మైనార్టీ మంత్రి ఎన్ ఎం డి ఫరూక్, మైనార్టీ సలహాదారు ఎం ఏ షరీఫ్ లకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వలి, మహమ్మద్ బషీర్, కరిముల్లా బాబా, షఫీ, షరీఫ్, ధని, ఖాజా షరీఫ్ మరియు మజీద్ కమిటీ లైన మజ్జిదే చిస్టీయా ఎంఎస్ఎన్ఆర్ కాలనీ, మజ్జిదే ఆయేషా, ఆశానగర్, తాండవపల్లి, చెయ్యేరు, విలసవల్లి, జనుపల్లి, చింతనలంక, బండర్లంక, అల్లవరం, అనాతవరం, ముమ్మిడివరం, ఐ పోలవవరం, కాట్రేనికొన, తాళ్లరేవు, కాపులపాలెం పెద్దలు పాల్గొన్నారు.





మరిన్ని వార్తా విశేషాలకై... www.viswamvoice.com



# కనకదుర్గ ఆలయంలో విగ్రహ ప్రతిష్ట

**తాళ్ళరేవు, విశ్వం వాయిస్ న్యూస్:** కాకినాడ జిల్లా తాళ్లరేవు మండల పరిధిలోని చిన్ బొడ్డు వెంకటాయపాలెం లో నూతనంగా కనకదుర్గ ఆలయం నిర్మించారు. ఈ ఆలయానికి శనివారం కనకదుర్గ అమ్మవారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం కు శ్రీకారం చుట్టారు. ఈనెల మూడో తేదీన విగ్రహ ప్రతిష్ట జరగనుందని ఆలయ కమిటీ తెలిపింది. ఆదివారం జరగబోయే విగ్రహా ప్రతిష్ట పూజలకు పుదుచ్చేరి ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చీఫ్ విప్ మరియు ముమ్మిడివరం నియోజకవర్గం శాసనసభ్యులు దాట్ల సుబ్బరాజు, కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు, మాజీ ఎమ్మెల్యే పొన్నాడ సతీష్ కుమార్, అగ్నికుల క్షత్రియ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బొడ్డు సత్యనారాయణ ఈ కార్యక్రమానికి హాజరుకానున్నారని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.



# విద్యుత్ లైన్ మార్పు

**- కేశవ స్వామి కాలనీ వాసులు ఆనందం వ్యక్తం**

**తాళ్లరేవు, విశ్వం వాయిస్ న్యూస్:** తాళ్లరేవు పంచాయతీ పరిధిలోని కేశవ స్వామి కాలనీ గృహాలపై నుంచి ఉన్న 33 / 11 కె.వి విద్యుత్తు లైన్ వల్ల గత కొన్ని సంవత్స రాలుగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. విద్యుత్ శాఖ అధికారులు, ప్రభుత్వం ప్రజల ఇబ్బందులు గమనించి శుక్రవారం ఎలక్ట్రికల్ ఏఈ సుబ్రమణ్యం ఆధ్వర్యంలో సుమారు 400 మీటర్ల మేర విద్యుత్తు లైనును కేశవ స్వామి కాలనీ సెంటర్లోకి మార్చారు. ఈ విద్యుత్తు లైన్ వల్ల గతంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నామని, 2011లో కాలనీలో ఒక ఇంటి నిర్మాణం పని చేస్తుండగా ఒక వ్యక్తి మృతి చెందిన సంగతి తెలిసినదే. కార్యక్రమంలో ఎలక్ట్రికల్ ఏఈ సుబ్రహ్మణ్యం, ఎల్ ఐ అప్పారావు, జె ఎల్ఎం సాయి, లైన్ మేన్ సూరిబాబు స్థానిక కాలనీవాసులు ఉన్నారు.


విశ్వం వాయిస్
అవినీతిపై- అక్షరసమరం...
తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY

కాకినాడ జిల్లా ఎడిషన్

ఆదివారం 2/ మార్చి/2025
www.viswamvoice.com






# స్వర్ణాంధ్రప్రదేశ్ నిర్మాణ దిశగా రాష్ట్ర బడ్జెట్ కూర్పు




**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని స్వర్ణాంధ్ర ప్రదేశ్‌గా పునర్నిర్మించే లక్ష్యంతో రూ. 3,22,359 కోట్లతో ప్రవేశ పెట్టిన 2025-26 వార్షిక బడ్జెట్ ఎంతో అద్భుతంగా ఉందని ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి, సాయి ప్రియా సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు జ్యోతుల శ్రీనివాసు ప్రశంసించారు. ఫిబ్రవరి 28 న రాష్ట్ర శాసన సభలో ఎన్.డి.ఏ. ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్లో పేద, బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి, సంక్షేమానికి నిధుల కేటాయింపులో అధిక ప్రాధాన్యతను ఇస్తూ స్వర్ణాంధ్ర నిర్మాణం కొరకు కూడా పెద్ద మొత్తంలో నిధులను కేటాయించడం హర్షణీయం అన్నారు. కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం కత్తిపూడిలోని సాయిప్రియా సేవా సమితి ప్రధాన కార్యాలయం నుంచి శనివారం ఓ పత్రికా ప్రకటనను జ్యోతుల శ్రీనివాసు విడుదల చేసారు. పేదవారికి నిత్యావసర సరుకులు అందుబాటులో ఉండే విధంగా వ్యవసాయ, వ్యవసాయ ఆధారిత రంగాలకు, సామాజిక భద్రతా పింఛన్లకు, ఉత్పాదకత రంగాలకు కూడా సమ ప్రాదాన్యతనిచ్చి స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ నిర్మాణానికి కూడా నిధులను కేటాయించిన వైనం స్వర్ణ అంధ్రప్రదేశ్ నిర్మాణానికి పూనాదులను వేసినట్టు అయిందని శ్రీనివాస్ తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. అదే విధంగా రాష్ట్ర అభివృద్ధిలో భాగంగా సామాజిక రంగాలు కూడా అభివృద్ధి చెందాలనే ఉద్దేశంతో ప్రభుత్వ మంత్రిత్వ వర్గంలోని అన్ని శాఖలకూ సమపాళ్ళలో నిధులను కేటాయించడం ముదావహం అన్నారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన సూపర్ 6 పధకాల అమలులో భాగంగా తల్లికి వందనం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతు భరోసా, ఎన్.టి.ఆర్. జలసిరి పధకానికి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులను పెద్ద మొత్తంలో కేటాయించడం అభిలషణీయమని శ్రీనివాస్ పేర్కొన్నారు. రాష్ట్ర బడ్జెట్టును ఇంత పక్కాగా రూపొందించి ఆయా శాఖలకు సముచితంగా నిధులను కేటాయించినప్పటికీ అందులో సింహ భాగం నిధులు గత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేసిన అప్పులను తీర్చడానికే వినియోగించ వలసి రావడం బాధాకరమని జగన్ అప్పుల కుప్పను జ్యోతుల శ్రీనివాసు ఎద్దేవా చేశారు. ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా ఆశాజనకంగా బడ్జెట్టును ప్రవేశ పెట్టినందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి, పిఠాపురం శాసన సభ్యులు కొణిదెల పవన్ కళ్యాణ్, ఆర్థికశాఖా మంత్రి పయ్యావుల కేశవ్, తెలుగుదేశం, జనసేన, బిజెపి శాసన సభ్యులకు జ్యోతుల శ్రీనివాసు ధన్యవాదాలు తెలిపారు.

# కార్నియాల సేకరణలో ప్రథమ స్థానంలో ధూళిపూడి వెంకటరమణ (బాబి)



**తాళ్ళరేవు, విశ్వం వాయిస్ న్యూస్:** కాకినాడ జిల్లా తాళ్ళరేవు మండలానికి చెందిన ధూళిపూడి వెంకటరమణ (బాబి) తాళ్లరేవు లయన్స్ క్లబ్ సభ్యులుగా, సామాజిక కార్యకర్తగా ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. లయన్స్ క్లబ్ సభ్యులుగా బాబి నేత్రదానంపై అవగాహన కల్పించి మరణానంతరం వారి కుటుంబ సభ్యుల ద్వారా నేత్రదానం (కార్నియాలు) చేయడంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో మొదటి స్థానంలో నిలిచారని రీజనల్ చైర్మన్ బిళ్ళకుర్తి శ్రీనివాస రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అనేకమంది కార్ని యా అంతత్వంతో మసకబారిన జీవితాల్లో వెలుగులు నింపుతు న్నారని, ధూళిపూడి బావి చేస్తున్న కార్నియాల సేకరణ వలన అనేకమంది అందత్వంతో బాధపడుతున్న వారికి కళ్ళల్లో ఆనందం చూస్తున్నామని, ఈ కార్నియాల సేకరణ ద్వారా అంధులైన వారికి కళ్ళల్లో ఆనందం నింపే దిశగా ధూళిపూడి బాబి చేస్తున్న సేవలు అభినందనీయమని అన్నారు. ఈ విధంగా ప్రతి లయన్స్ క్లబ్ సభ్యులు, సామాజిక కార్యకర్తలు వారి పరిధిలోని ప్రాంతాల్లో నేత్రదానంపై అవగాహన కల్పించేందుకు కృషి చేయాలని శ్రీని వాసరెడ్డి అన్నారు. ఈ కార్నియాల సేకరణకు బాదం బాలకృష్ణ ఐ బ్యాంకు వారి సేవలు అభినందనీయమని, బాదం బాలకృష్ణ ఐ బ్యాంకు నుండి టెక్నీషియన్లు సిబ్బంది వచ్చి కుటుంబ సభ్యుల అంగీకారం మేరకు బాబీ ఆధ్వర్యంలో అనేక మంది కార్నియాలను సేకరించిన ఐ బ్యాంకు సిబ్బంది సేవలను అభినందించారు. ఈ సందర్భంగా ధూళిపూడికి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ సభ్యులు రీజియన్ చైర్మన్ జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో తాళ్ళరేవు లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# చేనేత నాయకులు మాజీ ఎంపీటీసీ చల్లా వీర్రాజు మృతి



**మండపేట టౌన్, విశ్వం వాయిస్ న్యూస్:** కపిలేశ్వర పురం మండలం నెలటూరు కు చెందిన చేనేత నాయ కులు, మాజీ ఎంపీటీసీ చల్లా వీర్రాజు శనివారం మృతి చెందారు. చేనేత కార్మికులు సంక్షేమం కోసం విశేష కృషి చేశారు. గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో రాజ మహేంద్రవరంలో చికిత్స పొందుతూ మరణించారు. వివి ఎస్ ఎస్ చౌదరి వర్గీయుడుగా గుర్తింపు పొందారు. 1998లో నేలటూరు ఎంపీటీసీగా ఎన్నికయ్యారు. ప్రస్తుతం వైఎస్ఆర్ సీపీ చేనేత విభాగం నాయకులుగా వున్నారు. భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. వీర్రాజు మృతి పట్ల మండపేట నియోజక వర్గ వైసిపి ఇన్ ఛార్జ్ ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు,వైసిపి నాయకులు వేగుళ్ళ పట్టాభి రామయ్య చౌదరి,రెడ్డి రాధాకృష్ణ,చైర్ పర్సన్ పతివాడ నూక దుర్గా రాణి, షేక్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ షేక్ ఆలీ ఖాన్ బాబా,షేక్ ఇమామ్,యారమాటి వెంకన్న బాబు, సయ్యద్ రబ్బాని, షేక్ గౌస్ మొహిద్దిన్,పలువురు సంతాపం ప్రకటించారు.

# చింతలూరు నూకాంబిక అమ్మవారి బుట్టగరగ మహోత్సవం ప్రారంభం

**ఆలమూరు (కోనసీమ), విశ్వం వాయిస్ న్యూస్ :** ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ప్రసిద్ధి గాంచిన మండలంలోని చింతలూరు నూకాంబిక అమ్మవారి ఉత్సవాలను శనివారం ఆలయ కార్య నిర్వహణ అధికారి వీర్రాజు చౌదరి ఆధ్వర్యంలో ప్రారంభించారు. నూకాంబిక అమ్మవారికి ప్రీతిపాత్రమైన తాటాకులతో తయారు చేసిన బుట్ట గరగకు చుట్టూ వేప ఆకులు, చామంతి పూలతో అలంకరించి అమ్మవారు పేరున మార్చి 12 వరకూ మండలంలోని అన్ని గ్రామాల్లో గ్రామోత్సవాన్ని నిర్వహించనున్నట్లు ఈఓ వీర్రాజు చౌదరి తెలిపారు. ఇదే నెల 13 నుంచి పక్షం రోజుల పాటు ప్రతి రోజు రాత్రి మన్యం నుంచి తీసుకువచ్చిన మోదుగుపూలతో తయారు చేసిన గరగతో కొత్తపూలు, పాతపూలు జాతర ఉత్సవాలను నిర్వహించనున్నామన్నారు. మార్చి 28న పెద్ద జాగరణ, 29న తీర్థం, 30న ఉగాది పర్వదినాన్ని ఘనంగా నిర్వహించనున్నట్లు ధర్మాదాయ, దేవదాయశాఖ అధికారులు తెలిపారు.

# ఇంటర్మీడియెట్ పరీక్షలకు 29 మంది గైర్హాజరు




**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా శనివారం ప్రశాంతంగా ప్రారంభమైన ఇంటర్మీడియట్ పరీక్షల్లో భాగంగా మొదటి సంవత్సరం విద్యార్థులు పరీక్షలను రాసారు. ఇందులో భాగంగా కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం కత్తిపూడిలోని శ్రీ సీతారామా కళాశాల, శంఖవరంలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆదర్శ జూనియర్ కళాశాల, అన్నవరంలోని శ్రీ వీర వేంకట సత్యనారాయణ స్వామి దేవస్థానం జూనియర్ కళాశాలలోనూ ఈ పరీక్షలను నిర్వహిస్తున్నారు. చీఫ్ సూపరింటెండెంటుగా కె.కృష్ణవేణి, డిపార్ట్‌మెంటల్ అదికారి పి.వెంకటరమణ వ్యవహరిస్తున్న శంఖవరంలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆదర్శ జూనియర్ కళాశాలకు మొత్తం 303 మంది పరీక్షార్థులు పరీక్షకు హాజరు కావాల్సి ఉంది. ఐతే వాస్తవానికి 290 మంది మంది మాత్రమే హాజరు అయ్యారు. మిగతా 13 మంది విద్యార్థులు వారి వివిధ వ్యక్తిగత కారణాల వల్ల హాజరు కాలేదు. అలాగే చీఫ్ సూపరింటెండెంటుగా అరుణకుమారి వ్యవహరిస్తోన్న కత్తిపూడి శ్రీ సీతారామా కళాశాలకు 290 మంది పరీక్షార్థులకు గాను 274 మంది మాత్రమే హాజరు అయ్యారు. మిగిలిన 16 మంది విద్యార్థులు వారి వివిధ వ్యక్తిగత కారణాలతో హాజరు కాలేదు. తొలి రోజు పరీక్షా కేంద్రానికి విధ్యార్థులు ఎంతో ఉత్సాహంతో హాజరు అయ్యిన ప్పటికీ పరీక్షా కేంద్రాల గదుల్లోకి ప్రవేశించిగానే వారిలో ఉన్న ఉత్సాహం కాస్తా మటుమాయం అయ్యింది. పరీక్షా కేంద్రాల్లో పరీక్షార్థులకు తాగు నీటిని అందుబాటులో ఉంచడం తోపాటు ముందు జాగ్రత్త చర్యగా మూడు పరీక్షా కేంద్రాల్లోనూ శంఖవరం ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య శిబిరాలను నిర్వహించారు. శంఖవరం పరీక్ష కేంద్రంలో ఏఎన్ఎం. ఉందుర్తి గ్లోరీ, ఆశ కార్యకర్త జక్కల సూర్యకాంతం పాల్గొన్నారు. మొత్తం మీద తొలి రోజు పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. అన్నవరం పరీక్షార్థుల పూర్తి వివరాలు తెలియ రాలేదు. ఇక్కడ ఐదుగురు వ్యాయామ ఉపాధ్యాయు లను ఇన్విజిలేటర్లుగా ప్రభుత్వం నియమించింది.

# మార్షల్ హైస్కూల్‌లో సైన్స్ ఫేర్ కార్యక్రమం



**కాకినాడ రూరల్, విశ్వం వాయిస్ న్యూస్:** సామర్లకోట మండలం మాధవపట్నం గ్రామంలో మార్షల్ హై స్కూల్ నందు శనివారం సైన్స్ డే కార్యక్రమం నిర్వహించారు.పాఠశాలలోని విద్యార్థులు ప్రతి తరగతుల వారీగా వారి మేధస్సుకు సంబంధిం చిన ప్రాజెక్టులు తయారు చేసి స్కూల్‌కి విచ్చేసిన తల్లిదండ్రులకు, అతిథులకు వివరించారు.ఈ సైన్స్ డే కార్యక్రమమును మార్షల్ హై స్కూల్ నందు 2005 సంవత్సరంలో ప్రారంభించడం జరి గింది. కరస్పాండెంట్ వల్లూరి నోవాహు ప్రిన్సిపాల్ వల్లూరి మం జుల మాట్లాడుతూ పేద విద్యార్థులకు ఉచిత విద్యను అందించా లని మంచి నైతిక విలువలు కలిగిన విద్యార్థులుగా తీర్చిదిద్దాలనీ. ఉన్నత ప్రమాణాలతో విద్యను అందించాలని ఉద్దేశంతో స్థాపిం చడం జరిగిందని. విద్యార్థులకు కులమత వర్ణ భేదం లేకుండా ప్రతి విద్యార్థులను మంచి పౌరులుగాను నైతిక విలువలతో కూడిన ఎడ్యుకేషన్ అందించాలని, సమాజం పట్ల బాధ్యత కలిగిన పౌరు లుగా బాల్యం నుండే అవగాహన కలిగించాలని అనే ఉద్దేశంతో ఈ స్కూల్ ని స్థాపించడం జరిగిందని అన్నారు. అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే విద్యా బోధన కంప్యూటర్ ఎడ్యుకేషన్, నిరంత రం సీసీ కెమెరా పర్యవేక్షణ. దూర ప్రాంతం నుండి వచ్చే వారికి బస్సువ్యాన్ సౌకర్యం కలదని నోవాహు మంజుల మీడియాకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిఎస్ రజిని.డి ఎ రాజు, సందీప్ ఉపాధ్యాయులు పిల్లల తల్లిదండ్రులు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సమస్యలను పరిష్కరిస్తాము

**- ప్రజాదర్బార్‌లో అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే సత్యానందరావు**



**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్:** కొత్తపేట మండలం వాడపాలెం కార్యాలయం వద్ద స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ప్రజాదర్బార్ నిర్వహించారు.సమస్యలపై ప్రజల నుంచి వచ్చిన వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా సత్యా నందరావు మాట్లాడుతూ ప్రజలు ఇచ్చిన అర్జీలను స్వీకరించడం జరిగిందని ఈ అర్జీలను సంబంధిత అధికారులకు అందజేసి సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు.నేడు నిర్వహించిన ప్రజా దర్బార్‌లో 51 వినతులు వచ్చాయని వీటిని త్వరలోనే పరిష్కరిస్తామని సత్యానందరావు తెలిపారు.

# జాతీయ ఉమెన్స్ డే సందర్భంగా కొత్తపేట పోలీస్‌స్టేషన్‌లో అవగాహన సదస్సు



**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్:** జాతీయ ఉమెన్స్ డే సందర్భంగా ఎస్పీ ఆదేశాల మేరకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా డిఎస్పి రావులపాలెం సిఐ కొత్తపేట పోలీస్ స్టేషన్ నందు వివికె డిగ్రీ కళాశాల పోలీస్ స్టేషన్ నందు ఓపెన్ హౌస్ నిర్వహించి అందరికీ అవగాహన కల్పించడం జరిగింది సైబర్ నేరాలు పట్ల ఇన్స్టాగ్రామ్ ట్విట్టర్ ఫేస్బుక్ పరిచయాలు పట్ల అప్రమత్తమై అందరూ జాగరూపు లై మేలగాలని ఈ సందర్భంగా తెలియజేశారు.

# సాయిప్రియ సేవాసమితి 135 వారం అన్నదానం



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్:** కాకినాడ జిల్లా పిఠాపురం శాసనసభ నియోజకవర్గం కేంద్రం పిఠాపురంలోని పశువుల సంతలో రైతులకు, పశువుల బేరాల మధ్యవర్తులకు, వివిధ ఆస్పత్రుల్లోకి వచ్చి వెళ్లే రోగులకు, అలాగే బాట సారులకు నిర్వహించిన డొక్కా సీతమ్మ అన్నదానం కార్యక్రమం ఈ శనివారం కూడా విజయవంతంగా జరిగింది. పిఠాపురం నియోజకవర్గం గొల్లప్రోలు మండలం చేబ్రోలులోని సాయి ప్రియ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు, సాయిప్రియ ట్రేడర్స్ యజమాని, పిఠాపురం నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు, కాకినాడ జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి జ్యోతుల శ్రీనివాసు తన సొంత సొమ్ములను వెచ్చించి ఆంధ్రప్రదేశ్ అన్నపూర్ణ డొక్కా సీతమ్మ అన్నపానీయ సదుపాయ కేంద్రం పేరుతో 135 వారాలుగా ప్రతీ శనివారం పశువుల సంత సందర్భంగా మధ్యాహ్నం పూట అన్నదానాన్ని నిర్వహిస్తూ వస్తున్నారు. ఈ క్రమంలో ఈ శనివారం ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల మధ్య మొత్తం 700 మందికి అన్నదానం చేసారు. ఈ డొక్కా సీతమ్మ అన్నపానీయ సదుపాయ కేంద్రం అన్నదానంలో స్వచ్ఛందంగా వడ్డింపు సేవలను అందించిన పిఠాపురం నగరజనసేన నాయకులు అల్లంకిషోర్, జ్యోతుల అజయ్, కీర్తి చిన్నా, జ్యోతుల నాని, విప్పర్తి శ్రీను, నురుకుర్తి చంద్రశేఖర్ లను జ్యోతుల శ్రీనివాసు అభినందించారు. ఈ అన్న సదుపాయ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రత్తిపాడు నియోజక వర్గం శంఖవరం మండలం కత్తిపూడిలోని సాయిప్రియ సేవా సమితి ప్రధాన కార్యాలయం శనివారం సాయంత్రం ఒక ప్రకటనలో పిలుపును ఇచ్చింది.

# నాదెండ్లను మర్యాదపూర్వకంగా కలసిన కల్వకొలను తాతాజీ



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్:** మార్చి 14న జరగ బోవు జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్స వం సందర్భంగా కాకినాడ విచ్చేసిన జనసేన పార్టీ పీఏసీ చైర్మన్ రాష్ట్ర మంత్రివర్యులు నాదెండ్ల మనోహర్‌ని మర్యాద పూర్వకంగా కలిసిన జనసేన పార్టీ నాయకులు కల్వకొలను తాతాజీ పాల్గొన్నారు.

# మహిళా పోలీస్ లకు ప్రాథమిక వైద్య పరీక్షలు




**కడియం, విశ్వంవాయిస్ న్యూస్:** ప్రపంచ మహిళా దినోత్సవ వారోత్సవాలలో భాగంగా శనివారం కడియం పోలీస్ స్టేషన్ సీఐ ఎ వెంకటేశ్వరరావు కోరిక మేరకు కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్(ది పీఎంపీ అసోసియేషన్) జిల్లా శాఖ ఆధ్వర్యంలో మహిళా కానిస్టేబుల్స్ కు మహిళలకు, ఉచితంగా రక్తపోటు, షుగర్ పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేసారు. మినర్వా పాఠశాల పదవ తరగతి విద్యార్థినిలకు ఆరోగ్య పరిరక్షణ పెంపొందించే విషయాలను, పరీక్షలు భయం లేకుండా వ్రాయుటకు మనోధైర్యాన్ని నింపుతూ అవగాహన కల్పించడమైనది. ఈ కార్యక్రమంను మహిళా ఎస్ఐ ధనలక్ష్మి ప్రసన్న పర్యవేక్షణ చేయగా మహిళా సిబ్బంది సహకరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ దుర్గా ప్రసాద్, రైటర్ కె సురేష్ బాబు, హెడ్ కానిస్టేబుల్ రమణ, అసోసియేషన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బళ్ళా శ్రీనివాసరావు, పి దేవానందం, రాజమండ్రి శాఖ కోశాధికారి యు ప్రసాద్ బాబులు వైద్య సేవలందించారు.

# మొదటిరోజు పరీక్షలకు హాజరు కాని 30 మంది విద్యార్థులు






**కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్:** రాజబాబు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొదటి రోజు తెలుగు పరీక్షకు 30 మంది విద్యార్థిని విద్యార్థులు హాజరు కాలేదని ఇంచార్జ్ ప్రిన్సిపల్ రమతి తెలిపారు. శనివారం మొదటి సంవత్సరం ఇంటర్మీడియట్ తెలుగు పరీక్షకు జనరల్ విద్యార్థులు 16 మంది, ఒకేషనల్ జిఎస్సి పరీక్షకు 14 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాలేదన్నారు. మొదటి రోజు తెలుగు పరీక్ష ప్రశాంతంగా జరిగిందన్నారు. మొదటి రోజు పరీక్షలకు రాజమహేంద్రవరం ఉత్తర మండల డిఎస్పి వై శ్రీకాంత్ పరీక్షా కేంద్రాన్ని పర్యవేక్షించారు.



# మహిళలు బాలికల తమ భద్రతపై అవగాహన-శ్యాంసుందర్

## -పోలీస్ స్టేషన్ సందర్శించిన విద్యార్థులు




**కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్:** మహిళలు విద్యార్థునుల తమ భద్రత కోసం ప్రభుత్వం టోల్ ఫ్రీ నెంబర్లు ప్రవేశపెట్టిందని దీనిపై అందరూ అవగాహన కలిగి ఉండాలని కోరుకొండ స్టేషన్ హౌస్ ఆఫీసర్ శ్యాంసుందర్ అన్నారు. శనివారం జిల్లా ఎస్పీ నరసింహకిషోర్ ఉత్తర్వుల మేరకు రాజమహేంద్రవరం ఉత్తర మండల డిఎస్పీ వై శ్రీకాంత్ ఆధ్వర్యంలో కోరుకొండ సర్కిల్ ఇన్స్పెక్టర్ వై సత్యకిషోర్ పర్యవేక్షణలో కోరుకొండ ఎస్సై శ్యాంసుందర్ తన సిబ్బందితో కలిసి మహిళల సాధికారత కార్యక్రమంలో భాగంగా నిడిగట్ల వికాస్ కాలేజ్ విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమం పై అవగాహన కల్పించరు. ఈ కార్యక్రమంలో భాగంగా పోలీస్ స్టేషన్ రిసెప్షన్, మహిళా రక్షక్, డయల్ 112, %ఖీ×=% లాకప్, విహెచ్ఎఫ్ కమ్యూనికేషన్ సెట్ కోసం, ఆర్టిఐ యాక్ట్, గంజాయి, డ్రగ్స్ వంటి అంశాలపై విద్యార్థులందరికీ అవగాహన కల్పించారు. పలువురు విద్యార్థినులు పోలీస్ స్టేషన్ను సందర్శించి, వారి సందేహాలను ఎస్ఐ శ్యాంసుందర్ నివృత్తి చేశారు. మహిళలు భద్రత కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన చర్వాణి నెంబర్ 94932 06006 నెంబరు ఆపద సమయాల్లో సద్వినియోగం చేసుకోవాలన్నారు. టోల్ ఫ్రీ నెంబర్ 112 నెంబర్లు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నిరాశ్రయులు అవసరార్థులను ఆదుకుంటున్న స్వర్ణాంధ్ర

- 1600వ రోజుకి చేరిన స్వర్ణాంధ్ర మొబైల్ అన్నదాన సేవలు
- పుష్కర ఘాట్,ప్రభుత్వ ఆసుపత్రి,లాలాచెరువు వద్ద ప్రత్యేక భోజనం పంపిణీ
- లబ్ధిదారులకు దుస్తుల పంపిణీ
- మొబైల్ అన్నదాన సేవలకు దాతలు సహకరించాలని రాంబాబు పిలుపు







**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** నగరంలో అనాథలు, వృద్ధులు, నిరాశ్రయుల కోసం స్వర్ణాంధ్ర సేవా సంస్థ విశేష సేవలు దాతల సహకారంతో అందిస్తుందని స్వర్ణాంధ్ర ముఖ్య నిర్వాహకులు లయన్ డాక్టర్ గుబ్బల రాంబాబు అన్నారు .శనివారం మధ్యాహ్నం స్వర్ణాంధ్ర సేవా సంస్థ ఆధ్వర్యంలో జరిగిన ఉచిత మొబైల్ అన్నదాన పంపిణీ సేవా కార్యక్రమం పుష్కర ఘాట్ మరియు ప్రభుత్వ ఆసుపత్రుల వద్ద జరిగినది .మొబైల్ అన్నదాన సేవలు 1600 రోజులుగా నిరంతరంగా జరిగేందుకు సహకరిస్తున్న దాతలకు రాంబాబు కృతజ్ఞతలు తెలిపారు. వడ్డింపు లో పాల్గొంటున్న వాలంటీర్లను రాంబాబు ఈ సందర్భంగా అభినందన పూర్వకంగా సత్కరించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు రాంబాబు చేతుల మీదుగా దుస్తులను పంపిణీ చేశారు. 27 సంవత్సరాలుగా ఎలాంటి ప్రభుత్వ నిధులు లేకుండా నగరంలో స్వచ్ఛంద దాతలు సహకారంతో స్వర్ణాంధ్ర సేవలు నిర్వహించడానికి సహకరిస్తున్న అందరికీ రుణపడి ఉంటానని రాంబాబు తెలిపారు. అన్నార్తుల ఆకలి తీర్చడానికి 2020లో ప్రారంభించిన మొబైల్ అన్నదాన సేవలో నిరంతరంగా కొనసాగడానికి సహకరిస్తున్న దాతలకు సిబ్బందికి స్వీకరిస్తున్న లబ్ధిదారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఇంట్లో వేడుకలు కుటుంబ కార్యక్రమాలు జరిగినప్పుడు అదనంగా ఉన్న భోజనం సేకరించి రాత్రి పూట కూడా మొబైల్ అన్నదాన సేవలు అందిస్తున్నట్టు రాంబాబు తెలిపారు. స్వర్ణాంధ్ర మేనేజర్ హరికృష్ణ, సిబ్బంది కొండలరావు, హరిప్రసాద్, ధనలక్ష్మి మీరా కుమారి, దివ్య తదితరులు పాల్గొన్నారు.

## మాదిగ అమరవీరుల

# సంస్మరణ దినోత్సవంలో ఘన నివాళి



**కొవ్వూరు, విశ్వం వాయిస్ న్యూస్:** శనివారం ఉదయం కొవ్వూరు స్థానిక మెరకవీధి నందు గల డాక్టర్ బాబు జగజీవన్ రావ్ విగ్రహం వద్ద మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవం దళిత ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జరిగింది. డాక్టర్ బాబు జగ్జీవన్ రావ్ విగ్రహానికి రాష్ట్ర కార్యదర్శి కొడమంచిలి విజయ్ కుమార్ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఎస్సీ వర్గీకరణ సాధనలో అసువులు బాసిన మాదిగ అమరవీరులకు క్యాండిల్స్ తో నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి దళిత వర్గాల ఫెడరేషన్ డివీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చెట్టే రాజు మాట్లాడుతూ షెడ్యూల్డ్ కులాల రిజర్వేషన్ల వర్గీకరణ కోసం 3దశాబ్దాలుగా మాదిగలు చేస్తున్న పోరాటం చరిత్రలో నిలుస్తుందని మాదిగ అమరవీరుల ప్రాణత్యాగాలను గుర్తుపెట్టుకుని వారికి మాదిగలు రుణపడి ఉంటారని అన్నారు. ఇటీవల ఎస్సీ వర్గీకరణకు అసెంబ్లీ తీర్మానం చేసి మాదిగ అమర వీరుల కుటుంబాలకు ఐయిదు లక్షల రూపాయలు ఎక్స్గ్రేషన్ ఇచ్చినందుకున తెలంగాణ ప్రభుత్వానికి సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి దామోదర రాజ నరసింహాలకు కృతజ్ఞతలు తెలిపారు. ఇటీవల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నియమించిన రాజీవ్ రంజన్ మిస్రా కమిషన్ నివేదిక గడువు మార్చి 15లోపు ముగుస్తుందని అనంతరం ఎస్సీలను ఏ.బి.సి.డిలుగా వర్గీకరించి విద్యా ఉద్యోగ రంగాలలో మాదిగ ఉప కులాల ప్రజలకు న్యాయం చేయాలని అప్పటివరకు ఎటువంటి నోటిఫికేషన్లు విడుదల చేయొద్దని ప్రభుత్వాన్ని కోరారు. ఎస్సీ వర్గీకరణను జిల్లాల యూనిట్ గా కాకుండా రాష్ట్రాన్ని యూనిట్గా తీసుకుని వర్గీకరించాలని రాబోయే విద్యా సంవత్సరంలోపు వర్గీకరణకు మార్గదర్శకాలు రూపొందించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడును కోరారు. అనంతరం వర్గీకరణ సాధన కోసం అసువులు బాసిన కొవ్వూరు నియోజకవర్గం మలకపల్లి వాసి సిర్ర నాగేశ్వరరావు కుమారుడు సిరా రాజేంద్రప్రసాద్ను నాయకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాదిగ రిటైర్డ్ ఉద్యోగస్తుల సంక్షేమ సంఘం అధ్యక్షులు పెనుమాక జయరాజు, డివిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొడమంచిలి విజయ్ కుమార్ పెద్దాడ ఏసు బుజ్జి, చీలి ప్రసాద్, మార్లపూడి అచ్చిబాబు, మల్లిపూడి కిషోర్, క్రిస్టియన్ పేట అరుంధతీయులు పాల్గొన్నారు.

# ఇంటర్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించడానికి చర్యలు తీసుకున్నాం


## - డిఎస్పి వై శ్రీకాంత్



**కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్:** రాజమహేంద్రవరం ఉత్తర మండల డిఎస్పి పరిధిలోని నాలుగు సెంటర్లలో మార్చి ఒకటో తేదీ నుండి 20వ తేదీ వరకు జరగనున్న ఇంటర్మీడియట్ పరీక్షలకు ప్రతిష్ట చర్యలు తీసుకున్నామని డిఎస్పి వై శ్రీకాంత్ అన్నారు. శనివారం ఆయన డిఎస్పీ కార్యాలయంలో మాట్లాడుతూ కోరుకొండ-1, సీతానగరం-1, గోకవరం-2 నాలుగు పరీక్షా కేంద్రాల్లో సీసీ కెమెరాలు, సోలార్ కెమెరాలు, బాడీ కెమెరాలు పరీక్షా కేంద్రాలతో పాటు చుట్టుపక్కల ప్రాంతంలో ఏర్పాటు చేశామన్నారు. 200 మీటర్ల వరకు 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో జిరాక్స్ షాపులో తెలవకుండా చర్యలు తీసుకున్నామన్నారు. విద్యార్థులు రాసిన పరీక్ష పత్రాలను సురక్షితంగా భద్రపరచడానికి ప్రతిష్ట చర్యలు చేపట్టమన్నారు. విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో చక్కగా పరీక్షలు రాసి, విజయం సాధించాలన్నారు.

## కాటవరంలో అగ్ని ప్రమాదం

# టొబాకో బ్యారన్లు, రెండు పాకలు దగ్ధం



**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పు గోదావరి జిల్లా సీతానగరం మండలం కాటవరంలో చిట్టూరి వరప్రసాద్, పోలిన ప్రకాశంలకు చెందిన నాలుగు టొబాకో బ్యారన్లు, రెండు పాకలు అగ్ని ప్రమాదంలో దగ్ధమయ్యాయి. బ్యారన్లు పొగాకు క్యూరింగ్ చేస్తుండగా ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదం జరిగిందని స్థానికులు చెబుతున్నారు. ఈ ప్రమాదంలో 50 లక్షలు ఆస్తి నష్టం కలిగిందని బాధిత రైతులు తెలియజేస్తున్నారు. అగ్ని ప్రమాద సంఘటనా స్థలానికి ఎస్సై డి.రామ్ కుమార్ చేరుకుని ఫైర్ సిబ్బందితో కలసి మంటలు అదుపులోకి తెచ్చారు. అధికారులు స్పందించి రైతులను ఆదుకోవాలని స్థానిక రైతుల కోరుతున్నారు.

# నిరుద్యోగ భృతి,తల్లికి వందనం, రైతుకు సాయం చేసేందుకు సరిపడా నిధులు ఎక్కడ..?

- బౌండరీలు దాటని అంకెలతో సూపర్ సిక్స్ సాధ్యమేనా ..?
- ఏపీ బడ్జెట్ పై బాలేపల్లి మురళీధర్ విమర్శ



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టిన బడ్జెట్ పై కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, పిసిసి మెంబర్ బాలేపల్లి మురళీధర్ విమర్శలు గుప్పించారు. ఎన్నికల ముందు కూటమి ఇచ్చిన హామీలకు ప్రభుత్వం ఏర్పడిన తర్వాత చేస్తున్న పనులకు పొంతన లేదన్నారు. ఇదే విషయం నిన్న ప్రవేశపెట్టిన బడ్జెట్ తేట తెల్లం చేసిందని విమర్శించారు. ఓట్ల కోసం అమలు సాధ్యం కానీ హామీలు గుప్పించి చేతులెత్తేసామని చెప్పలేక సంక్షేమ పథకాల నిధులకు కోతలు పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. యువతకు ఉద్యోగాల మాట ఉత్తి మాటేనన్నారు. బౌండరీ దాటని అంకెలతో సూపర్ సిక్స్ కొడతామంటే ఎలా సాధ్యమవుతుందని ప్రశ్నించారు. నిరుద్యోగ భృతి, తల్లికి వందనం, రైతుకు సాయం చేసేందుకు సరిపడా నిధులు కేటాయించలేని విషయాన్ని ప్రజలు గమనించాలన్నారు. కచ్చితంగా కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకాల విషయమై ఇచ్చిన హామీలను నెరవేర్చే అవకాశాలు కనిపించడం లేదన్నారు. కాంగ్రెస్ పాలనలోని రాష్ట్రం సుభిక్షంగా ఉందని, ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్మెంట్ వంటి పథకాలతో ప్రజల మనసులో చిరస్థాయిగా నిలిచిన దివంగత నేత వై.యస్ రాజశేఖర్ రెడ్డి కాంగ్రెస్ పాలన ప్రజలు గుర్తు చేసుకుంటున్నారని అన్నారు.

# జిఎంఆర్ పాలిటెక్నిక్ కళాశాల అభివృద్ధికి కృషి

## కళాశాల పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో సభ్యులు



**రాజమహేంద్రవరం రూరల్, విశ్వం వాయిస్ న్యూస్:** బొమ్మూరులోని డా.బిఆర్ అంబేద్కర్ జిఎంఆర్ పాలిటెక్నిక్ కళాశాల అభివృద్ధికి పూర్వవిద్యార్థులు తమ వంతు కృషిచేస్తామని పూర్వవిద్యార్థులు అసోసియేషన్ సభ్యులు బోరుగడ్డ జోసఫ్, శ్రీనివాస్‌లు తెలిపారు. శనివారం బొమ్మూరు లోని జిఎంఆర్ పాలిటెక్నిక్ కళాశాలలో 1987-2021వరకు చదువుకున్న పూర్వవిద్యార్థులు సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ముందుగా పూర్వవిద్యార్థులు కళాశాలలో కొత్తగా రెనోవేషన్ చేసిన అడ్మిన్, కంప్యూటర్ క్లాస్‌రూమ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీల్యాబ్‌లు, లైబ్రేరిని సందర్శించడం జరిగింది. అనంతరం ప్రిన్సిపాల్ వి.నాగేశ్వరరావు, కంప్యూటర్, మెకానికల్, ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ హెడ్‌లను కలిసి కళాశాల అభివృద్ధిపై చర్చించారు. ప్రస్తుతం కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు పూర్వవిద్యార్దులు కెరీర్‌గైడెన్స్‌పై అవగాహన కల్పించడం జరిగింది. ఈసందర్భంగా పూర్వవిద్యార్దుల అసోసియేషన్ ఉపాధ్యక్షుడు బోరుగడ్డ జోసఫ్, కోశాధికారి కొంబత్తు శ్రీనివాస్‌లు మాట్లాడుతూ అసంపూర్తిగా నిలిచిపోయిన హాస్టల్ భవనాన్ని పూర్తి చేయడంతో పాటు, లాబ్స్ ఎక్విప్‌మెంట్‌ను ప్రభుత్వం వెంటనే స్పందించి తగిన నిధులు విడుదల చేస్తే విద్యార్థుల భవిష్యత్తుకు దోహదపడుతుందన్నారు.

2105లో పూర్వ విద్యార్థుల ద్వారా ఆర్‌వో ప్లాంట్ ఏర్పాటుచేయడం జరిగిందని, అన్ని డిపార్ట్‌మెంట్‌ల ల్యాబ్‌లను ఆధునీ కరించడంతో పాటు, తరగతి గదులలో డ్రింకింగ్ వాటర్ సదుపాయం కల్పిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పూర్వవిద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# దేవారం గ్రామానికి వచ్చే బస్సు సమయాన్ని మార్చాలి

## ఉద్యోగులు,విద్యార్థులు, ప్రయాణికులు సౌకర్యార్థం వినతిపత్రం అందజేసిన ఆదివాసీ జేఏసీ నాయకులు



**దేవీపట్నం, విశ్వం వాయిస్ న్యూస్:** దేవారం గ్రామానికి వచ్చే బస్ టైమింగ్స్ మార్చమని గోకవరం ఆర్టీసీ డిఎం రామన్న దొరకి ఆదివాసీ జేఏసీ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆదివాసి జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్ మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు జిల్లా, రంపచోడవరం నియోజకవర్గం, దేవీపట్నం మండలం పరిధిలోని దేవారం గ్రామానికి ఉదయం 6 గంటలకు సాయంత్రం 6 గంటలకు గోకవరం ఆర్టీసీ డిపో నుండి వచ్చే బస్సుకు సమయాన్ని ఉదయం 8 గంటలకు దేవారం గ్రామానికి ఆర్టీసీ బస్సు వచ్చే విధంగా ఏర్పాటు చేయాలని, సాయంత్రం ఐదు గంటలకు గోకవరం ఆర్టీసీ డిపో నుండి బయలుదేరే విధంగా టైమింగ్స్ మార్చాలి అని, ఉద్యోగులు,విద్యార్థులు,ప్రయాణికులు సౌకర్యార్థం దేవారం బస్ టైమింగ్స్ మార్పు చేయడానికి సానుకూలంగా స్పందించారన్నా రు. ఈ కార్యక్రమంలో ఆదివాసి జేఏసీ రాష్ట్ర కార్యదర్శి కారం రామన్న దొర,ఆదివాసీ జేఏసీ మండల కార్యదర్శి యలగాడ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# అసెంబ్లీ సాక్షిగా అబద్ధాల బడ్జెట్

- ఇమామ్ మౌజన్ ల వేతనాలు రెట్టింపు చేసింది జగన్ ప్రభుత్వం.
- రంజాన్ నెల నిర్వహణ కోసం ప్రతి మసీదుకు 50,000 ఇవ్వాలి.
- మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి మొహమ్మద్ ఆరిఫ్ డిమాండ్.




**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** గత జగనన్న ప్రభుత్వంలో మైనారిటీలకు జరిగిన మేలును వక్రీకరిస్తూ, అమలు చేయని వాగ్దానాలను సైతం అమలు చేసినట్టు భ్రమింప చేస్తూ బడ్జెట్ లోని మైనార్టీ కేటాయింపుల ప్రసంగం మొత్తం అబద్దాలతోనే సరిపోయిందని మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి, జిల్లా వక్ఫ్ బోర్డు మాజీ చైర్మన్ మొహమ్మద్ ఆరిఫ్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం ఉదయం స్థానిక జాంపేట లోని తన కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ బడ్జెట్ ప్రసంగం ముస్లిం సమాజాన్ని తీవ్ర విస్మయానికి గురిచేసిందని, ప్రసంగంలోని ఇన్ని అవాస్తవాలు ఉంటే ఇక అమలు జరిగే తీరు ఏ విధంగా ఉంటుందోనని ఆందోళన వ్యక్తం చేశారు. ఇమామ్, మౌజన్ల గౌరవ వేతనాలు చంద్రబాబు ప్రభుత్వ హయాంలో ఐదు వేలు, మూడు వేలు గా ఉండేవని, 2019 ఎన్నికలకు ముందు ప్రజా సంకల్ప యాత్రలో భాగంగా నాటి ప్రతిపక్ష నేత వైయస్ జగన్మోహన్ రెడ్డి ముస్లింల సాధక బాధకాలను స్వయంగా మాట్లాడి తెలుసుకొని ఇమామ్ మౌజన్ ల వేతనాలు రెట్టింపు చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందని, అదేవిధంగా 2019లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధి కారంలోకి వచ్చిన వెంటనే ఇమామ్ లకు పదివేలు,మౌజన్ లకు ఐదువేలగా పెంచి ఇవ్వడం జరిగిందని అన్నారు. తమ పాలనలో ఒక్క నెల కూడా గౌరవ వేతనాలు బకాయి పడలేదని కావాలంటే పాతపద్దులు తిరగేసి చూసుకోవచ్చని సలహా ఇచ్చారు. ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత పది నెలల గౌరవ వేతనాలు బకాయిలను అనేక మార్లు రాష్ట్రవ్యాప్తంగా అనేకమంది ముస్లింలు విజ్ఞప్తి చేయగా ఈ మధ్యనే ఆరు నెలల వేతనాలు విడుదల చేశారని, ఇంకా నాలుగు నెలల వేతనాలను కూడా సత్వరమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మసీదుల నిర్వహణ కోసం ప్రతి నెల 5000 రూపాయలు అదనంగా ఇస్తామని ఇచ్చిన హామీని అమలు చేస్తూ 10 నెలల నిర్వహణ బకాయిలను రంజాన్ నెల ప్రారంభమైన సందర్భంగా మసీదుల నిర్వహణ కోసం ప్రతి మసీదుకు 50,000 అదనంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు.

# నేడు గీత్ సంగీత్ సినీ సంగీతా విభావరి




**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** గీత్ సంగీత్ సినీ సంగీత సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం 5:30 నిముషాలకు, రాజమండ్రి ఆనం కళాకేంద్రంలో ప్రముఖ గాయకులు, రాజమండ్రి, లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్,వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్,తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్,మిరాకిల్ బుక్ ఆఫ్ రికార్డ్స్,రిటైర్డ్ అడిషనల్ ఎస్.పి మొహమ్మద్ ఖాన్ విశాఖపట్నం వారిచే తెలుగు,హిందీ సినీ గీతాల లైవ్ ఆర్కెస్ట్రా ప్రోగ్రాం జరుగుతుందని సినీ నటుడు, గాయకుడు జిత్ మోహన్ మిత్ర, సంస్థ అధ్యక్షుడు మహ్మద్ ఖాన్ చెప్పారు. రాజమండ్రి ప్రెస్ క్లబ్ లో శనివారం వారు మీడియాతో మాట్లాడుతూ ఈ సంగీత విభావరిలో ముఖ్య అతిధిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రి కందుల దుర్గేష్ హాజరవుతారని తెలిపారు. సినీ గాయకుడు జిత్ మోహన్ మిత్ర అధ్యక్షతన, రాజమండ్రి ట్రైనింగ్ కాలేజ్ పూర్వ విద్యార్థులు ఆధ్వర్యంలో ఆర్కెస్ట్రా జరుగుతుందని మహ్మద్ ఖాన్ తెలిపారు, ప్రవేశం ఉచితమని, కుటుంబ సమేతంగా విచ్చేసి కార్యక్రమంను విజయవంతం చేయాలని కోరారు.



## కేంద్రప్రభుత్వం భద్రాచలం వరకు రైల్వే లైన్ పొడిగించాలి

**- మాలమహానాడు భద్రాద్రి జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లాడి పౌల్ రాజ్**

**ఎటపాక / భద్రాచలం, విశ్వం వాయిస్ న్యూస్ :** కేంద్రప్రభుత్వం దృష్టి సారించి భద్రాచలం వరకు రైల్వే లైన్ పొడిగించాలని మాలమహానాడు భద్రాద్రి జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లాడి పౌల్ రాజ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. స్థానిక ఏఎంసీ కాలనీలో పట్టణ అధ్యక్షుడు దేగల శివ అధ్యక్షతన మాలమహానాడు ముఖ్య కార్యకర్తల సమావేశం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాలమహానాడు భద్రాద్రి జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లాడి పౌల్ రాజ్ హాజరై మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం భద్రాచలానికి రైల్వే లైన్ పొడిగించాలని కోరారు. రైల్వే నిర్మాణం పూర్తి అయితే సుదూర ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు ప్రయాణం సౌకర్యవంతంగా ఉంటుందన్నారు. ఈ రైల్వే పొడగింపుకు స్థానిక ఎంపీ పోరిక బాలరాం నాయక్ భద్రాచలం అభివృద్ధి కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బర్ల రామకృష్ణ, దాసరి శాంతయ్య, యేసు, గుండె శీను, మురికి శీను, ఖుషిన శ్యామ్, ఉదయ్ కాంత్, వంశీ, చీకటి దశంబాబు, సమూయేలు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## దేవరంపాడు శ్రీ వెంకటేశ్వర స్వామి తిరుణాళ్ళలో వాహన పార్కింగ్ టికెట్ల వివాదం



**రాజుపాలెం, విశ్వం వాయిస్ న్యూస్ :** రాజుపాలెం మండలం దేవరంపాడు శ్రీ వెంకటేశ్వరస్వామి (నేతి వెంకన్న స్వామి)మొదటి వారం తిరునాళ్ళ సందర్భంగా వాహనాలకు పార్కింగ్ టిక్కెట్లు విషయమై అటవీశాఖ అధి కారులకు, దేవస్థాన పాలక వర్గంకు మద్య టిక్కెట్ల వసూలు వివాదం.టిక్కెట్లు అడవి శాఖ అధికారులు ఆద్వర్యంలో వసూలు చేయాలని జిల్లా పారెస్ట్ అధికారికి ఫిర్యాదు చేశారు.లేదు, దేవస్థానం పాలకమండలి వారు మాత్రమే టికెట్ వసూలు చేయాలని స్థానిక మండల నాయకులు సత్తెనపల్లి శాసనసభ్యుడు కన్నా లక్ష్మీ నారాయణకు పిర్యాదు చేశారు. ప్రస్తుతం ఇరువైపుల నుండి పార్కింగ్ వాహన టిక్కెట్లు వసూలు చేస్తున్నడంతో దేవస్థానం దగ్గర వాహనదారులు తీవ్ర ఆగ్రహం,ఆసహానం వ్యక్తం చేస్తున్నారు.


# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY

**GENERAL NEWS**

ఆదివారం 02/మార్చి/2025

www.viswamvoice.com






## సంప్రదాయమైన సరికొత్త డిజైన్లలో జోయాలుక్కాస్ పునఃప్రారంభం

- కాకినాడలో వరల్డ్ ఫేవరెట్ జ్యావలర్ ఏకైక షోరూమ్ జోయాలుక్కాస్
- ప్రత్యేకమైన ఫస్ట్-లుక్ కలక్షన్స్, ప్రత్యేకమైన ప్రారంభోత్సవ డిస్కౌంట్లు
- ప్రారంభించిన ఎమ్మెల్యే వనమాడి కొండబాబు,డిజిఎం ఏం రాజేష్ కిషన్




**కాకినాడ, విశ్వం వాయిస్ న్యూస్:** భారతదేశం జోయాలుక్కాస్,వరల్డ్ ఫేవరెట్ జ్యావలర్, కాకినాడలో శనివారం ఉదయం ప్రపంచ స్థాయికి చెందిన తమ షోరూంను గొప్పగా పునః ప్రారంభించింది. కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే వనమాడి కొండబాబు, జోయాలుక్కాస్ డిజిఎం ఏం రాజేష్ కిషన్ జోయాలుక్కాస్ గ్రూప్ సినియర్ మేనేజ్మెంట్ హాజరై కార్యక్రమానికి మరింత ప్రత్యేకత కలిగించారు.శ్రీ జోయాలుక్కాస్, చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ మాట్లాడుతూ కాకినాడ పట్టణంలోని కీలక ప్రాంతంలో నెలకొన్న, ఈ పూర్తిగా అభివృద్ధి చేయ బడిన షోరూం ప్రపంచ స్థాయికి చెందిన జ్యువలరీ అనుభవాలను అభివృద్ధి చెందుతున్న పట్టణ కేంద్రాలకు తీసుకురావడానికి జోయాలుక్కాస్ వారి నిబద్ధతను సూచిస్తోంది. ఈ ఆధునిక సదుపాయంలో అంతర్జాతీయ ప్రమాణాలు గల ఇంటీరియర్ డిజైన్, ఆధునిక భద్రతా వ్యవస్థలు, వ్యయభరితమైన కలక్షన్స్ సంప్రదాయబద్ధమైన సమకాలిన డిజైన్లలో లభిస్తున్నాయి. ప్రారంభోత్సవంలో ప్రత్యేకమైన ఫస్ట్-లుక్ కలక్షన్స్, ప్రత్యేకమైన ప్రారం భోత్సవపు డిస్కౌంట్లు, అభినందనపూర్వకమైన డిజైన్ సంప్ర దింపులు ఉన్నాయి అండ్ ఎంతోమంది సంతృప్తికరమైన షాపర్స్ ప్రత్యేకమైన జోయాలుక్కాస్ సేవలను ఆనందిం చారు. పునరుద్ధరించబడిన కాకినాడ షోరూం ఇప్పుడు తెరిచి ఉంది, సాటిలేని సొగసుదనం, కళాపనితనం మరియు వ్యక్తిగత వ్యక్తీకరణ ప్రపంచాన్ని అన్వేషించడానికి జ్యువలరీ ఔత్సాహికులను ఆహ్వానిస్తోంది. మీరు శాశ్వ తమైన సంప్రదాయబద్ధమైన ఆభరణాలను లేదా సమ కాలిన స్టేట్మెంట్ జ్యువలరీని కోరుకుంటున్నా, జోయా లుక్కాస్ మీకు సాటిలేని అనుభవాన్ని వాగ్దానం చేస్తోంది. ఈ షోరూం రీటైల్ ప్రదేశాన్ని మించినది- ఇది అంతర్జాతీయ డిజైన్ పోకడలతో స్థానిక సాంస్కృతిక అందం మిశ్రమం జోయాలుక్కాస్ వారి మిషన్ కు చిహ్నం. జాగ్రత్తగా కూర్చబడిన కలక్షన్స్ ఈ ప్రాంతానికి చెందిన గొప్ప జ్యువలరీ సంప్రదాయాలను సూచిస్తూనే సమకాలిన అంతర్జాతీయ పోకడలను చేరుస్తున్నాయి. చూపించబడిన బ్రాండ్స్ లో అనుగ్రహ, ప్రైడ్, ఎలిగంజా, యువ, అపూర్వ మరియు రత్న జ్యావలరీ కలక్షన్స్ ఉన్నాయి. ఇంకా, 2025కి చెందిన గోల్డ్ మరియు డైమండ్స్ తాజా డిజైన్లు కూడా ప్రదర్శించబడ్డాయి. జ్యువలరీ ప్రేమికులు అందరికి ఇది ఖచ్చితంగా ప్రధాన ఆకర్షణగా నిలుస్తుంది అని,మా కొత్తగా పునరుద్ద రించబడిన కాకినాడ షోరూం కేవలం విక్రయాలకు మాత్రమే వేదిక కాదు, కళాత్మకత, కళాపనితనం, మరియు ఉత్తమమైన జ్యువలరీ యొక్క ఉద్వేగభరితమైన ప్రాధాన్యతలను కస్టమర్లు అనుభవించే గమ్యస్థానంగా నిలుస్తుంది. ఈ ఆకర్షణీయమైన ప్రజల కోసం మా విశిష్టమైన శ్రేష్టతను మళ్లీ తీసుకువచ్చి నందుకు మేము ఎంతో ఉల్లాసంగా ఉన్నాము." జోయాలుక్కాస్ గ్రూపు గురించి: జోయాలుక్కాస్ గ్రూపు విభిన్నమైన వ్యాపార ప్రయోజనాలు గల బహుళ బిలియన్ డాలర్ల అంతర్జాతీయ మిశ్రమం. భారతదేశం సహా అంతర్జా తీయంగా 11 దేశాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తున్న ఈ గ్రూపు వ్యాపారాల్లో జ్యువలరీ, మనీ ఎక్స్ చెంజ్, ఫ్యాషన్ అండ్ సిల్క్ భాగంగా ఉన్నాయి. ప్రపంచవ్యాప్తంగా 9,000 మంది నిపుణులతో, జోయాలుక్కాస్ అంతర్జా తీయంగా ఎన్నో పురస్కారాలు పొందిన మరియు గుర్తించబడిన జ్యావలరీ రిటైల్ చెయిన్స్ లో ఒకటి అని వారి అభిప్రాయాన్ని తెలియజేసారు.

## ఫెర్టి-9 ఫెర్టిలిటీ సెంటర్ల ద్వారా సంతాన సాఫల్యం సాధ్యం

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** ఫెర్టి-9 ఫెర్టిలిటీ సెంటర్ల ద్వారా సంతాన సాఫల్యం సాధ్యం..సంతానలేమితో బాధపడుతున్న దంపతులకు ఫెర్టి9 ఫెర్టిలిటీ సెంటర్లు ఒక వరమని ఫెర్టి9 ఫెర్టిలిటీ సెంటర్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ జ్యోతి పేర్కొన్నారు. రాజమహేంద్రవరం హోటల్ మంజీరాలో ఫెర్టిజ్ఞాన్ సంతాన సాఫల్య నిపుణులు సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ జ్యోతి మాట్లాడితూ ఆంధ్ర తెలంగాణ రాష్ట్రాలలో 11 ఫెర్టి9 ఫెర్టిలిటీ సెంటర్ల ద్వారా సంతాన లేమితో బాధపడుతున్న దంపతులకు 70 శాతం సంతాన సాఫల్యం అయ్యేవిధంగా వైద్య సేవలు అందిస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం యువతలో సంతానలేమి ఎక్కువగా ఉందని అన్నారు. దీనికి కారణం ఒత్తిడితోపాటు, సెల్ ఫోన్ ఎక్కువ సమయం వినియోగించడం, వివాహాలు ఆలస్యంగా చేసుకోవడం, శారీరక శ్రమ, వ్యాయామం చేయకపోవడం, ఫాస్ట్ ఫుడ్, జంక్ ఫుడ్స్ ఎక్కువగా తినడం వంటి కారణాలని అన్నారు. దంపతులలో సంతాన ఉత్పత్తి కలిగించే విధంగా మందులతో ప్రయత్నిస్తామని అన్నారు. తప్పనిసరి పరిస్థితుల్లో ఐ వి ఎఫ్ ద్వారా సంతాన సాఫల్యం అయ్యేలా వైద్యం అందిస్తామని అన్నారు. రాజమండ్రి ఆబ్స్టెట్రిక్ అండ్ గైనకాలజికల్ సొసైటీ, ఆంధ్రప్రదేశ్ వైద్య మండలి సహకారంతో, ఫెర్టిజ్ఞాన్ సదస్సును విజయ వంతంగా నిర్వహించామని తెలిపారు. భారతదేశ వ్యాప్తంగా వున్న ప్రముఖ సంతానసాఫల్య నిపుణులు, గైనకాలజిస్టులు ఆరోగ్యసంరక్షణా నిపుణులు ఈ సదస్సుకు హాజరై, సంతాన సాఫల్య చికిత్సలో అధునాతన పరి ణామాలు, ఉత్తమ అభ్యాసాలని చర్చించారని పేర్కొన్నారు. పునరుత్పత్తి ఆరోగ్యానికి సంబంధించి వివిధ అంశాలని




లోతుగా చర్చించడానికి ఈ సదస్సు వేదిక అని అన్నారు. వంధ్యత్వం, గైనకాలజిస్ట్ దృక్కోణంలో ఎఆర్?టి చట్టం, సంతానసాఫల్య సంరక్షణలో ఇటీవలి అధునాతన మార్పులు, మగ భాగస్వామి మదింపు, పదేపదే గర్భం నిలవకపోవడం, ఆసక్తికరమైన కేసు విషయాలు వంటి ఎన్నో విషయాలని ఈ సదస్సుకు హాజరైన డాక్టర్లు చర్చించారని వివరించారు.మొత్తం 137మంది ఆరోగ్య నిపుణులు పాల్గొని ఈ సదస్సుని విజయవంతం చేశారని అన్నారు. భాగస్వామ్య వాతావరణాన్ని, ఆలోచనలు ఇచ్చిపు చ్చుకోవడాన్ని, క్లినికల్ అనుభవాలని పంచు కోవడాన్ని, పునరుత్పత్తి వైద్యంలో ఇటీవలి ఆవిష్కరణలు చర్చించడాన్ని ఈ సదస్సు ప్రోత్సహించింది న్నారు. “దేశం నలుమూలల నుంచి నిపుణులు వచ్చి పాల్గొనడం, వారు చూపించిన ఉత్సాహం, సంతాన సాఫల్యం ఎదుర్కొంటున్న సవాళ్ళు, ఈ రంగంలో జరుగుతున్న ఆవిష్కరణలని చర్చించాల్సిన ఆవశ్యకతని ప్రతిఫలిస్తున్నాయని అన్నారు. భారతదేశంలో సంతాన సాఫల్య భవిష్యత్తుని తీర్చిదిద్దడంలో మా కృషి కూడా వున్నందుకు గర్విస్తున్నాం” అని అన్నారు. పున రుత్పత్తి ఆరోగ్య సమూహాల్లో నిరంతరం నేర్చుకోడానికి,

- పునరుత్పత్తి ఆరోగ్యం మెరుగుపరిచేందుకు రాజమండ్రిలో ఫెర్టిజ్ఞాన్ సదస్సులో కలిసిన సంతాన సాఫల్య నిపుణులు
- ఫెర్టి-9 ఫెర్టిలిటీ సెంటర్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ జ్యోతి



వృత్తిపరమైన అభివృద్ధిని సాధించడానికి ఫెర్టి9 ఫెర్టిలిటీ సెంటర్ కట్టుబడి వుందన్నారు.

ఫెర్టిజ్ఞాన్ వంటి సమావేశాలని నిర్వహించడం ద్వారా ఫెర్టి9, భారతదేశ వ్యాప్తం గా సంతాన సాఫల్య చికిత్సల్లో అధునాతన పద్ధతుల్ని ప్రోత్సహిస్తూ భారతదేశవ్యాప్తంగా రోగులకి ఫలితాలు మెరుగయ్యేలా చేసేందుకు నిరంతరం కృషిచేస్తుందని పేర్కొన్నారు.




**- బడ్జెట్ లో తమకు పెద్దపీట వేశారని కృతజ్ఞతలు**

## 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పట్ల నాయీ బ్రాహ్మణుల హర్షం

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** రాష్ట్ర బడ్జెట్లో కూటమి ప్రభుత్వం నాయీ బ్రాహ్మణులకు పెద్దపీట వేశారని రాజమండ్రి నగర నాయీ బ్రాహ్మణులు హర్షం వ్యక్తంచేశారు. క్షౌరశాలలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇవ్వడం పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్ కు వారంతా కృతజ్ఞతలు తెలియజేశారు. టీడీపీ రాజమండ్రి పార్లమెంట్ అధికార ప్రతినిధి, నాయీ బ్రాహ్మణ నాయకుడు దాస్యం ప్రసాద్, రాజమండ్రి నగర నాయీ బ్రాహ్మణుల సాధికారక సమితి అధ్యక్షుడు అలజంగి దేవుడు ఇతర నాయకులతో కలిసి రాజమండ్రి ప్రెస్ క్లబ్ లో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. దాస్యం ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర బడ్జెట్లో నాయీ బ్రాహ్మణులకు ప్రాధాన్యం ఇవ్వడం తమకు సంతోషం కలిగిస్తోందని చెప్పారు. గతంలో 150 యూనిట్లు ఉండే ఉచిత విద్యుత్ ను ఇప్పుడు 200 యూనిట్లకు పెంచడం దీని కోసం బడ్జెట్లో రూ. 450 కోట్లు కేటాయించడం ఎన్డీయే కూటమి ప్రభుత్వానికి తమ సామాజిక వర్గంపై ఉన్న ప్రత్యేక శ్రద్ధను చాటుతోందని హర్షం వ్యక్తంచేశారు. గత వైసీపీ ప్రభుత్వం మరుగున పడేసిన ఆదరణ-2 పథకాన్ని పునః ప్రారంభిస్తూ రూ.1000 కోట్లు బడ్జెట్లో కేటాయించడం శు భపరిణామమని వ్యాఖ్యానించారు. ఇది మంచి ప్రభుత్వం, బడుగు బలహీన వర్గాల కులవృత్తుల వారికి అన్ని విధాలా అండగా ఉండే ప్రభుత్వమని కృతజ్ఞతలు తెలిపారు. గతంలో కూడా 2014-19 మధ్య సీఎం చంద్రబాబు ఫెడరేషన్ ద్వారా నాయీ బ్రాహ్మణులకు రూ.147 కోట్లు కేటాయించారని, ఆదరణ-2 లో నాయీ బ్రాహ్మణులకు రూ.87 కోట్లు ఖర్చు చేశారని, సంగీత కళాశాలలు ప్రారంభించారని, స్కిల్ డెవలప్మెంట్ కోసం చర్యలు చేపట్టారని గుర్తు చేశారు. వైసీపీ అధికారంలోకి రాగానే నాయీ బ్రాహ్మణులకు మొండిచెయ్యి చూపిందని దాస్యం ప్రసాద్ విమర్శించారు. అందుకే 2024 ఎన్నికల్లో ఎన్డీయే కూటమి అధికారంలోకి రావడానికి నాయీ బ్రాహ్మణులు తమవంతు కృషి చేశారని, దాని ఫలితంగా ఇప్పుడు తమ సామాజిక వర్గానికి ప్రభుత్వం పెద్దపీట వేసిందని అన్నారు. నామినేటేడ్ పదవుల్లో ప్రాధాన్యం ఇస్తోందని, టీటీడీ బోర్డు సభ్యునిగా వైద్యం శాంతారాంకు అవకాశం ఇచ్చారని చెప్పారు. రానున్న రోజుల్లో మిగతా పోస్టుల్లో కూడా అవకాశం కల్పించేందుకు కృషి చేస్తారన్న నమ్మకం ఉందని అన్నారు. ఇదికదా అభివృద్ధి అంటే ఇదికదా సంక్షేమం అంటే అని సంతోషం వ్యక్తం చేశారు. రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ త్వరలో నగరంలోని ఎండోమెంట్ కమిటీల్లో దేవాలయాల ట్రస్టు బోర్డుల్లో తమ సామాజిక వర్గానికి చెందిన వారిని డైరెక్టర్లుగా నియమిస్తామని హామీ ఇచ్చారని దాస్యం ప్రసాద్ చెప్పారు. అలజంగి దేవుడు మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వం ఎప్పుడూ నాయీ బ్రాహ్మణులకు మేలు చేస్తుందని సంతోషం వ్యక్తం చేశారు. ఎండోమెంటు కమిటీల్లో అవకాశం కల్పిస్తానని చెప్పిన రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ కు కృతజ్ఞతలు తెలిపారు. విలేకరుల సమావేశంలో నాయీ బ్రాహ్మణ సాధికారిక సమితి జిల్లా సభ్యులు పెండ్యాల నాగే శ్వరరావు, కొరుపల్లి నాగేశ్వరరావు, బిళ్ళకుర్తి శ్రీనివాస్, కోటిపల్లి చంద్రశేఖర్, రాజమహేంద్రవరం నాయి బ్రాహ్మణ సంఘ,రూరల్ అధ్యక్షులు మినపకుర్తి ఈశ్వర రావు,రాలి సత్తిరాజు, పాత్రలపల్లి సురేష్, పాలవలస లోకేష్, పెండ్యాల మహేష్,జామి ప్రసాద్,బర్లి రాము,కనకరాజు, నాయి బ్రాహ్మణ ఎన్డీఏ కూటమి నాయకులు పాల్గొన్నారు.

## శ్రీఅష్టలక్ష్మియాగం భూమిపూజకు సర్వం సిద్ధం

**- ఉష్ణగుండాల సమీపంలో ఏర్పాట్లు**

**- గుండాల ఎంపిటిసి గొంగడి వెంకటరామిరెడ్డి**



**ఎటపాక , విశ్వం వాయిస్ న్యూస్ :** మండల పరిధిలో శ్రీ సీతారామచంద్రస్వామి వారు సీతాసమేతుడై నడయాడిన ఉష్ణ గుండాల సమీ పంలో మార్చి 12 నుండి 23 వరకు జరగనున్న శ్రీఅష్టలక్ష్మియాగం నిమిత్తం మార్చి 2 ఆదివారం ఉదయం శ్రీఅష్టలక్ష్మి పీఠం వ్యవస్థాపక ఆచార్యులు , శ్రీ పీతాంబరం రఘునాథచార్యులు స్వామీజీ వారి ఆధ్వర్యంలో భూమిపూజ కార్యక్రమం నిర్వహించ బడుతుందని గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకట్రామిరెడ్డి పేర్కొన్నారు. శ్రీఅష్టలక్ష్మి యాగం నిర్వహించే ఆశ్రమ స్థలంలో 108 మంది జంటలతో నాగలితో దుక్కిని కదిలించి భూమి పూజ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలి పారు. కావున ఈ కార్యక్రమంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని భక్తులందరూ ఈ కార్యక్ర మంలో పాల్గొని అమ్మవారి అనుగ్రహాన్ని పొం దాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శ్రీ అష్టలక్ష్మి పీఠం వ్యవస్థాపకాచార్యులు, శ్రీ పీతాంబరం రఘు నాథచార్యులు స్వామీజీ, నక్కా భాస్కరరావు ( రిటైర్డ్ డిఈ పంచాయతీరాజ్ ), గాదె మాధవరెడ్డి (పట్టణ సంఘ సేవకులు), తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు పుట్టి రమేష్ బాబు, ఎడ్ల లక్ష్మణరావు, ఎడ్ల బాలాజీ, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

## త్యాగవీరులను స్మరించుకోవడం మనందరి బాధ్యత

**ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల ఇంచార్జ్ అలవాల రాజా పెరియార్**

**భద్రాచలంలో ఘనంగా మాదిగ అమరవీరుల దినోత్సవం**



**ఎటపాక / భద్రాచలం, విశ్వం వాయిస్ న్యూస్ :** త్యాగాల్లో అన్నిటికంటే గొప్ప త్యాగం ప్రాణత్యాగం , అలాంటి త్యాగవీరులను స్మరించుకోవడం మనందరి బాధ్యతని అలవాల రాజా పెరియార్ పేర్కొన్నారు. మాదిగ అమరవీరుల దినోత్సవం సందర్భంగా శనివారం స్థానిక అంబేద్కర్ సెంటర్ లో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి, ఎంఎంఎస్, ఎంఎస్ఎఫ్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మాదిగ అమరవీరుల దినోత్సవాన్ని డప్పు దరువులతో ఘనంగా నివాళులు అర్పించారు. ముందుగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన కార్యక్ర మాన్ని ఉద్దేశించి ఎంఎస్పి, ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల ఇంచార్జ్ అలవాల రాజా పెరియార్ మాట్లాడుతూ మాదిగ జాతి చిరకాల ఆకాంక్ష ఎస్సీల వర్గీకరణ లక్ష్యసాధన కోసం తమ విలువైన ప్రాణాలు అర్పించిన మాదిగ అమరవీరులు తెల్ల బండ్ల రవిమాదిగ, చిర్రా నాగేశ్వరావు మాదిగ, మీరా సాహెబ్ మాదిగ, జింజారపు ప్రభాకర్ మాదిగ, పొన్నాల సురేంద్రమాదిగ, నడిమిండ్ల దామోదర్ మాదిగ, ములుగు మహేందర్ మాదిగ, దర్శనాల భారతి మాదిగ, పెద్దడ ప్రకాష్ రావు మాదిగ, బండారు పోచులయ్యమాదిగ, కోడూరి రాజఎల్లయ్య మాదిగ, చాట్ల కాంతారావు మాదిగ, రావులపల్లి నరసింహమూర్తి మాదిగ, గద్దల భాస్కర్ మాదిగ, అగ్నిపర్తి తిరుపతి మాదిగ జిల్లాలో, నియోజక వర్గంలో, మండలంలో ఎందరో అమరులు ఉద మిస్తూ అనారోగ్య కారణాల రీత్యా అసువులు బాసిన అమరుల సాక్షిగా ఎస్సీ వర్గీకరణ సాధించ కుందామని అన్నారు. ఈ కార్యక్రమంలో మహాజన మహిళా సమైక్య ఎంఎంఎస్ జిల్లా అధ్యక్షురాలు మేకల లత మాదిగ, మహిళ సమైఖ్య ఎంఎంఎస్ జిల్లా ఉపాధ్యక్షురాలు కొప్పుల నాగమణి మాదిగ, పోల్లురి సంధ్య మాదిగ, లక్ష్మి మాదిగ, ఇసంపల్లి లలిత మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు కొప్పుల తిరుపతి మాదిగ, భద్రాచలం పట్టణ సీనియర్ నాయకులు కొమ్మ గిరి వెంకటేశ్వర్లు మాదిగ, కోట ప్రభాకర్ మాదిగ, రాయల రాము మాదిగ, ఇసంపల్లి ముత్యం మాదిగ , మేడ్చెర్ల లక్ష్మణ్ మాదిగ, ఎమ్మార్పీఎస్ పట్టణ నాయకులు బందెల రామకృష్ణ మాదిగ, తుంగ వెంకన్న మాదిగ, కొట్టే సాయి మాదిగ, కనుకు శ్రీనివాస్ మాదిగ, కనుకు సాగర్ మాదిగ, నరందాస్ శివశంకర్ మాదిగ,రాజు మాదిగ, అవులూరి శీను మాదిగ, మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ ఎంఎస్ఎఫ్ పట్టణ నాయకులు కనుకు పుష్పరాజు మాదిగ, కుర్రాజుల సాయి చరణ్ మాదిగ, ఇరుగు బాలాజీ మాదిగ, అగ్నిపర్తి జ్వలజ , దీప్తి , స్వప్న , రమ్య , తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అవకతవకలు

**- అయినా మేమే గెలుస్తాం : హర్షకుమార్**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో అధికార కూటమి ప్రభుత్వం అనేక అవకతవకలకు పాల్పడిరదని అమలాపురం మాజీ ఎంజి జి.వి హర్షకుమార్ ఆరోపించారు.ఈ ఎన్నికల్లో చంద్రబాబునాయుడు సర్వశక్తులను ఒడ్డారని, అయినప్పటికీ తన తనయుడు జివి సుం దర్ విజయం సాధిస్తాడని హర్షకుమార్ ధీమా వ్యక్తం చేశారు.తమకు ఓట్లు వేసిన పట్టభద్ర ఓటర్లకు ధన్యవాదాలు తెలియజేశారు. స్థానిక రాజీవ్‌గాంధీ కళాశాలలోని సమావేశపు హాలులో శనివారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో హర్షకుమార్ మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో అధికార కూటమి ప్రభుత్వ నిలబెట్టిన అభ్యర్థి తరపున రూ.3000 నుండి రూ.5వేల వరకు డబ్బులు పంపిణీ చేశారని ఆరోపించారు. స్వయం గా ఉప ముఖ్యమంత్రి నియోజకవర్గంలో ఈ డబ్బు లు పంపిణీ జరగడం సిగ్గుచేటన్నారు. కాషాయం దుస్తులు వేసుకుని ఇటువంటి పనులు చేయడం సరికా దన్నారు. చంద్రబాబు తన పాలనపై నమ్మకంలేకో, తమను ప్రజలు నమ్మడం లేదన్న అనుమానంతోనో ఎమ్మెల్సీ ఎన్నికల్లో అవతవకలకు పాల్పడ్డారని ఆరోపించారు. గతంలో తాను 2002లో రాజమండ్రి మేయర్ పదవికి పోటీ చేసినప్పుడు కూడా చంద్రబాబు తమకు రాజ మండ్రిలో అభ్యర్థి దొరక్కా వైజాగ్ నుండి దిగుమతి చేసుకోవడమే కాకుండా ఎన్నికల్లో మొదటి సారిగా రూ.500 ఓటుకు ఖర్చుచేశారని గుర్తుచేస్తారు. తనను ఓడిరచడానికి డివిజన్‌కి ఒక మంత్రిని పెట్టి ప్రచారం చేయించారని, ఎన్నికల్లో విజయానికి చంద్రబాబు చేయని ప్రయత్నం లేదన్నారు. అయినప్పటికీ తనను కేవలం 650 ఓట్ల తేడాతో మాత్రమే గెలిచారని గుర్తు చేశారు. నాడు తనకు కాంగ్రెస్ పార్టీ సహకరించకపోగా, వెన్నుపోటు పొడిచారని గుర్తు చేసుకున్నారు. ఇప్పుడు ఎమ్మెల్సీ ఎన్నికల్లో అప్పటిలాగే చంద్రబాబు నాయకుడు వ్యహరించారన్నారు. 7వ తరగతి వారికి కూడా పట్టభద్రుల ఓటు కల్పించారని, అయితే తాము దరఖాస్తు చేయించిన వేలాది మందికి ఓట్లు రాకుండా చేశారని ఆరోపించారు. కూటమి వద్ద డబ్బు ఉండొచ్చని అయితే తమకు ప్రజాబలం, యువత బలం ఉందన్నారు. కూటమి ఎన్ని అవకతవకలకు పాలపడినప్పటికీ తమ విజయం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

**ఇది మోసపూరిత బడ్జెట్**

చంద్రబాబు ప్రభుత్వంపై 420 కేసు పెట్టాలి.రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపట్టిన బడ్జెట్ మోస పూరితంగా ఉందని హర్షకుమార్ ఆరోపించారు. ఎన్నికల్లో గెలవడానికి అనేక ఆరోపణలు ఇచ్చి ఎగ్గొట్టిన వారిని శిక్షించాల్సిన అవసరం ఎంత్కెనా ఉందన్నారు.రాష్ట్ర బడ్జెట్‌లో గత ఎన్నికల్లో కూటమి ఇచ్చిన హామీలు నెరవేర్చేవిధంగా లేదన్నారు. ప్రజ లకు హామీలు ఇచ్చి మోసం చేసినందుకు చంద్రబాబు ప్రభుత్వంపై 420 కేసులుపెట్టాలని, ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేయాలన్నారు.

మరిన్ని వార్తా విశేషాలకై... www.viswamvoice.com



# అను లెగ్స్ అందంతో స్టన్నింగ్

అను ఇమ్మాన్యుయేల్.. లెగ్స్ అందంతో స్టన్నింగ్ ఫోటోల్లో ఆమె స్టైలిష్ లుక్, కూల్ బూట్స్ తో కాంబినేషన్ సూపర్ గా ఉందని నెటిజన్లు కామెంట్ చేస్తున్నారు. క్యూట్ యాక్ట్రెస్‌గా తనకంటూ ఒక ప్రత్యేకమైన క్రేజ్ అందుకున్న అను ఇమ్మాన్యుయేల్ అప్పుడప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్ గా మారుతోంది. ఇక లేటెస్ట్ ఇన్స్టాగ్రామ్ పోస్టుతో మరోసారి వైరల్ గా మారింది. అమ్మడు అందంతో కూడా ఆకట్టుకుంది. ఫోటోల్లో ఆమె స్టైలిష్ లుక్, కూల్ బూట్స్ తో కాంబినేషన్ సూపర్ గా ఉందని నెటిజన్లు కామెంట్ చేస్తున్నారు. అను తన క్యూట్ ఎక్స్‌ప్రెషన్స్ తో పాటు ఫ్యాషన్ సెన్స్ కూడా మరోసారి ప్రదర్శించింది. ఈ లేటెస్ట్ ఫోటోషూట్ ఆమె అభిమానుల్లో ప్రత్యేక ఆసక్తి రేకెత్తిస్తోంది. గత కొంతకాలంగా సినిమాల పరంగా పెద్దగా కనిపించకపోయినా, సోషల్ మీడియాలో మాత్రం తన అందం, స్టైల్‌తో అలరిస్తూనే ఉంది అను. ఈ ఫోటోలలో ఆమె సింపుల్‌గా ఉన్నా, ఆమె వ్యక్తిత్వం, స్టైల్ మాత్రం మరింత ప్రత్యేకంగా నిలిచాయి. సెటిన్ చైర్ మీద కూర్చొని నిశ్చింతగా ఆలోచనల్లో ఉన్నట్లు కనిపించడం, ఆమెను ఫ్యాషన్ ఐకాన్‌గా నిలబెట్టేలా ఉంది. ఇక ఆమె కెరీర్ విషయానికి తెలుగులో పలు సినిమాలతో మంచి గుర్తింపు తెచ్చుకున్న నటి. ఆమెకు మొదటి బ్రేక్ 2016లో వచ్చిన 'మజ్ను' మూవీతో వచ్చింది. ఆ తర్వాత 'కిట్టు ఉనాడు జాగ్రత్త', 'నా పేరు సూర్య', 'అజ్ఞాతవాసి' వంటి చిత్రాలలో భిన్నమైన నటనతో ఆకట్టుకుంది. అయితే, గత కొన్నేళ్లుగా పెద్దగా విజయాలు సాధించకపోయినా, అను తనకంటూ ఒక ఫ్యాన్ బేస్ ను ఏర్పరుచుకున్నారు.

# అల్లు అర్జున్ నెక్స్ట్.. అసలు

పుష్ప 2తో బిగ్ హిట్ అందుకున్న తర్వాత బన్నీ నెక్స్ట్ సినిమా ఎప్పుడు ఎనౌన్స్ చేస్తాడా? అనే ప్రశ్న కేవలం తెలుగు ఆడియెన్స్‌కే పరిమితం కాలేదు. పుష్ప ఫ్రాంచైజీ వల్ల అల్లు అర్జున్‌కు పాన్ ఇండియా స్థాయిలో భారీ క్రేజ్ వచ్చింది. అందుకే ఆయన నెక్స్ట్ ప్రాజెక్ట్‌పై దేశవ్యాప్తంగా సినీ లవర్స్ అంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. అయితే ఈ సారి బన్నీ మరింత జాగ్రత్తగా అడుగులు వేస్తున్నట్లు తెలుస్తోంది. తను ఏ డైరెక్టర్‌తో పని చేయాలి.. ఏ కథను ఎంచుకోవాలి.. అనే విషయంలో టైమ్ ఎక్కువ తీసుకుంటున్నట్లు స్పష్టమవుతోంది. ఇదే



కారణంగా గత కొన్ని నెలలుగా బన్నీ నెక్స్ట్ సినిమా గురించి ఎన్నో గుసగుసలు వినిపించాయి. మొదట అట్లీతో సినిమా ఖరారు అయినట్లు టాక్ వచ్చింది. తర్వాత అనూహ్యంగా త్రివిక్రమ్‌తో సినిమా ఫిక్స్ అయ్యిందని నిర్మాతలు అధికారికంగా అనౌన్స్ చేశారు. అయితే ఈ ప్రాజెక్ట్‌కి ఇంకా స్క్రిప్ట్ పూర్తిగా లాక్ కాలేదని అప్పటినుంచే టాక్ ఉంది. ఇప్పుడు మళ్లీ అట్లీ ప్రాజెక్ట్ లైన్‌లోకి వచ్చినట్లు కొత్త వార్తలు హల్‌చల్ చేస్తున్నాయి. బన్నీతో పాటు, అభిమానులు కూడా గందరగోళానికి గురవుతున్నారు.

ఈ నేపథ్యంలో త్రివిక్రమ్-అల్లు అర్జున్ సినిమాపై నిర్మాత నాగవంశీ క్లారిటీ ఇచ్చారు. ఈ సినిమా షూటింగ్ ఈ ఏడాది ద్వితీయార్థంలోనే స్టార్ట్ అవుతుందని స్పష్టం చేశారు. అంటే జూన్ తర్వాత ఎప్పుడైనా మొదలయ్యే అవకాశం ఉంది. అయితే అది జూలైలోనా అక్టోబర్‌లోనా, డిసెంబర్‌లోనా? అన్నది ఇంకా స్పష్టత లేదు. ఇదిలా ఉంటే, త్రివిక్రమ్ తన సినిమాల విషయంలో చాలా కేర్ తీసుకునే దర్శకుడు. ఈసారి పాన్ ఇండియా రేంజ్‌కి తగిన భారీ ప్రాజెక్ట్ కావడంతో ప్రీ ప్రొడక్షన్‌ను గట్టిగా ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. త్రివిక్రమ్ ఇప్పటి పాన్ ఇండియా స్థాయిలో భారీ యాక్షన్ ఫిల్మ్‌లు డైరెక్ట్ చేయలేదు. కానీ ఈసారి బన్నీతో కలిసి పక్కా కమర్షియల్ మాస్ ఎంటర్‌టైనర్ చేయబోతున్నారని చెబుతున్నారు. అందుకే స్క్రిప్ట్ విషయంలో కూడా చాలా జాగ్రత్తగా ఉన్నాడు. ఆలస్యం అయినా సరే, ఎలాంటి లోపాలు లేకుండా సినిమాను ప్లాన్ చేస్తున్నట్లు టాక్. దీన్ని బట్టి అట్లీ సినిమాకు వెంటనే అవకాశం ఉండకపోవచ్చని అర్థమవుతోంది.



# రాజా సాబ్ ఆగమనం ఎప్పుడు

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ ప్రస్తుతం వరుస చిత్రాలతో బిజీగా ఉన్న విషయం తెలిసిందే. అయితే ఈసారి ప్రభాస్ అభిమానులు చాలా కాలం తర్వాత ఆయనను రొమాంటిక్ జానర్‌లో చూసేందుకు ఎదురుచూస్తున్నారు. అందుకు కారణం 'ది రాజా సాబ్' అనే సినిమా. ఈ చిత్రానికి ప్రముఖ దర్శకుడు మారుతి దర్శకత్వం వహిస్తుండగా, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నిర్మిస్తోంది. ఇప్పటికే ఈ సినిమా ప్రీ ప్రొడక్షన్ పనులు, షూటింగ్ వార్తలు తెగ వైరల్ అవుతున్నాయి. ఇటీవల ప్రభాస్ ఆధ్యాత్మిక యాక్షన్ డ్రామాలు, పీరియాడికల్ ఫిక్షన్ మూవీల్లో నటిస్తూ వచ్చిన నేపథ్యంలో, ఈసారి రొమాంటిక్ జానర్‌లో ప్రభాస్ నటించడం ఆయన అభిమానుల్లో ఆసక్తిని పెంచింది. ప్రభాస్ నుంచి రొమాంటిక్ చిత్రం వచ్చి చాలా కాలమైంది. దీంతో ఈసారి 'ది రాజా సాబ్' కోసం ఆడియన్స్ పెద్ద ఎత్తున ఎదురుచూస్తున్నారు. తాజాగా ఈ సినిమా షూటింగ్‌కు సంబంధించి ఒక కీలక అప్‌డేట్ వచ్చింది. ఈ మూవీ షూటింగ్ నవంబర్ 2024 నాటికి పూర్తవుతుందని, స్వయంగా ఈ సినిమా నిర్మాత టిజి విశ్వప్రసాద్ ఒక కార్యక్రమంలో తెలిపారు. "ప్రభాస్‌కి వరుస ప్రాజెక్ట్స్ ఉన్నప్పటికీ, ఈ సినిమాను త్వరగా పూర్తి చేయాలని ప్రణాళికలు చేస్తున్నాం. ఆయనపై మరింత ఒత్తిడి తేవడాన్ని తగ్గించడమే లక్ష్యం. అందుకే, సినిమా షూటింగ్‌ను ఫాస్ట్ ట్రాక్‌లో ఫినిష్ చేసేందుకు అనుకూల షెడ్యూల్స్ ప్లాన్ చేశాం" అని నిర్మాత వెల్లడించారు. మారుతి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో మాళవిక మోహనన్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఇటీవలే బాలీవుడ్‌లో పలు సినిమాలతో మంచి క్రేజ్ సంపాదించుకున్న మాళవిక, ఈ సినిమాలో ప్రభాస్‌తో రొమాంటిక్ కెమిస్ట్రీ చూపించనుంది. ఈ సినిమాలో ప్రముఖ నటులు కూడా కీలక పాత్రల్లో నటిస్తున్నారు.



# బ్లాక్ అవుట్ ఫిట్‌లో సంయుక్త

గ్లామర్, గ్రేస్‌కి న్యూ డెఫినిషన్! సాంప్రదాయ లుక్‌లో మాత్రమే కాకుండా, మోడ్రన్ స్టైల్స్‌లో కూడా సంయుక్త చాలా స్టన్నింగ్‌గా కనిపిస్తుందని నెటిజన్లు కామెంట్ చేస్తున్నారు. సౌత్ ఇండస్ట్రీలో తన ప్రత్యేకతను చాటుకుంటూ వరుస విజయాలతో దూసుకెళ్తున్న నటి సంయుక్త మీనన్, ఇటీవల సోషల్ మీడియాలో షేర్ చేసిన ఫోటోలు మరోసారి చర్చనీయాంశంగా మారాయి. బ్లాక్ స్టైలిష్ అవుట్‌ఫిట్‌లో, స్టన్నింగ్ లుక్‌తో ఆమె ఇచ్చిన ఫోజులు అభిమానుల మనసును దోచుకుంటున్నాయి. సమకాలీన ఫ్యాషన్‌కి సరికొత్త నిర్వచనం ఇస్తూ సంయుక్త ఈ సారి కూడా తన ప్రత్యేకతను మరోసారి నిరూపించింది. ఆమె ధరించిన బ్లాక్ టాప్, స్కర్ట్ లుక్ హుందాగా, క్లాసీగా కనిపిస్తుంది. ఈ ఫోటో షూట్‌లో ఫ్యాషన్ స్టైలిస్ట్ శ్రుతి మంజరి ఆధ్వర్యంలో ఈ లుక్ డిజైన్ చేయబడింది. ఆమె వేసిన డిజైనర్ అవుట్‌ఫిట్‌లో సంయుక్త మోడ్రన్ ఫ్యాషన్ ట్రెండ్‌ను ప్రతిబింబిస్తుంది. అంతేకాకుండా, ఫోటోగ్రాఫర్ ఇషాన్ నిఖిల్ గిరి ఈ ఫోటోలను తన ప్రత్యేకమైన టెక్నిక్‌తో అందంగా క్యాప్చర్ చేశారు. ఫోటోలో బ్లాక్ కలర్ మోడ్రన్ టాప్, స్టైలిష్ స్కర్ట్‌తో పాటు మెరిసే బ్రేస్లెట్, సింపుల్ బ్లాక్ బ్లేజర్‌తో సెన్సేషన్ క్రియేట్ చేస్తూ కనిపిస్తుంది సంయుక్త. ఈ ఫోటోలు పోస్ట్ చేసిన వెంటనే నెటిజన్లు, అభిమానులు సంయుక్తకు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. సాంప్రదాయ లుక్‌లో మాత్రమే కాకుండా, మోడ్రన్ స్టైల్స్‌లో కూడా సంయుక్త చాలా స్టన్నింగ్‌గా కనిపిస్తుందని నెటిజన్లు కామెంట్ చేస్తున్నారు.

# నేహా సర్గమ్ కొత్త నేషనల్ క్రష్



రష్మిక మందన్న తన అందం మరియు అభినయంతో యూత్ లో మంచి ఫాలోయింగ్ ను సొంతం చేసుకుని నేషనల్ క్రష్ ఇమేజ్ ను సొంతం చేసుకున్న విషయం తెల్సిందే. పుష్ప మరియు యానిమల్ సినిమాలతో పాన్ ఇండియా స్టార్ గా రష్మిక మందన్న దూసుకు పోతుంది. ఈ సమయంలో సోషల్ మీడియాలో కొత్త నేషనల్ క్రష్ పుట్టుకొచ్చింది. మీర్జాపూర్ స్టార్ నేహా సర్గమ్ ను అభిమానులతో పాటు సోషల్ మీడియా జనాలు నేషనల్ క్రష్ అంటూ పొగడ్తల వర్షం కురిపిస్తున్నారు. మిర్జాపూర్ సీజన్ 3 లో సలోని భాభి పాత్రలో నటించి మెప్పించిన ఈమెకు సోషల్ మీడియాలో ఓవర్ నైట్ క్రేజ్ దక్కింది. భాభి అంటూ నేహా సర్గమ్ ఫోటోలను సోషల్ మీడియా ద్వారా తెగ షేర్ చేస్తూ ఉన్నారు. నేషకల్ క్రష్ అంటూ ఫ్యాన్స్ మరియు నెటిజన్స్ తో పిలిపించుకుంటున్న ఈ అమ్మడు ముందు ముందు బాలీవుడ్ తో పాటు సౌత్ లో బిజీ బిజీగా సినిమాలు చేసే అవకాశాలు ఉన్నాయంటూ విశ్లేషణలు వస్తున్నాయి. మిర్జాపూర్ సీజన్ 3 కి ఆశించిన స్థాయిలో ప్రేక్షకుల నుంచి స్పందన దక్కడం లేదు అనేది టాక్. అయితే అందులో నటించిన నేహా సర్గమ్ కి మాత్రం సిరీస్ కి మించిన పాపులారిటీ దక్కింది. ముందు ముందు ఈమె బోల్డ్ కంటెంట్ వెబ్ సిరీస్ లకు మోస్ట్ వాంటెడ్ నటి అయ్యే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. అలాగే సినిమాల్లో కూడా ఈమె ను రాబోయే రోజుల్లో ఎక్కువగా చూస్తామని కొందరు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. రొమాంటిక్ సన్నివేశాల్లో రెచ్చి పోయిన ఈ అమ్మడు నేషనల్ క్రష్ అనడంలో ఎలాంటి సందేహం లేదు.




VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com